# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




లోపలిపేజీలో

రహదారుల ప్రమాదాలను నివారించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం


సంపుటి:02 సంచిక:76 ఆదివారం నవంబర్ 03, 2024 పేజీలు :10 వెల:రూ 5/-

published from Ananthapuramu, Kadapa, Vijayawada, Circulated at AndhraPradesh & Telangana




## పరిశ్రమదారుల్లో విశ్వాసాన్ని నింపిన మంత్రి లోకేశ్ అమెరికా టూర్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఐదేళ్ల విధ్వంసక పాలనలో దెబ్బతిన్న బ్రాండ్ ఏపీని పునరుద్ధరించడమే లక్ష్యంగా లోకేశ్ అమెరికా పర్యటన దిగ్విజయంగా సాగింది. వారం రోజుల పర్యటనలో 100కు పైగా దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో మంత్రి లోకేశ్ వరుస భేటీలు నిర్వహించారు. గత నెల 25న అమెరికా పర్యటనకు వెల్లిన లోకేశ్ రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక అమలు చేస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను వివరించి, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించారు. దిగ్గజ కంపెనీలు మైక్రోసాఫ్ట్, టెస్లా, అమెజాన్, ఎన్ విడియా, యాపిల్, గూగుల్ క్లౌడ్, పెరోట్ గ్రూప్, రేవేచర్, సేల్స్ ఫోర్స్, ఫాల్కన్ ఎక్స్, ఈక్వినెక్స్, జడ్ స్కాలర్ తదితర కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యారు. గత నెల 29న లాస్ వేగాస్ లో 23దేశాల నుంచి 2వేల300 చిన్న, మధ్యతరహా పారిశ్రామికవేత్తలు హాజరైన ఐటీ సర్వ్ సినర్జీ సమ్మిట్ కు విశిష్ట అతిథిగా హాజరై రాష్ట్రంలో పెట్టుబడులకు గల అనుకూలతలను వివరించారు. ఏపీపై గత ఐదేళ్లుగా నెలకొన్న దురభిప్రాయాన్ని తొలగించి, పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కలిగించే యత్నం చేశారు.పర్యటన చివరి రోజూ న్యూయార్క్ లోని విట్ బై హోటల్‌లో పారిశ్రామికవేత్తలు, బ్యాంక్ ఆఫ్ అమెరికా ప్రతినిధులతో లోకేశ్ సమావేశమయ్యారు. బ్లూప్రింట్ తో వచ్చే పరిశ్రమలకు ఎటువంటి జాప్యం లేకుండా వెనువెంటనే అనుమతులిచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు చురుగ్గా పని చేస్తోందని తెలిపారు. 974 కిలోమీటర్ల సువిశాల తీరప్రాంతానికి అనుసంధానంగా రోడ్డు, ఎయిర్ కనెక్టివిటీ ఏపీలో అందుబాటులో ఉందని వివరించారు.రాబోయే 18 నెలల్లో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం కానుందని, దీంతో ఉత్తరాంధ్ర ముఖచిత్రం మారిపోతుందని తెలిపారు.

మిగతా 2లో

# సిక్కోలు టీడీపీలో కలకలం

## కూన పై రాజకీయ కుల కుట్ర నిజమేనా?



ప్రజాభూమి ప్రతినిధి,శ్రీకాకుళం: రాజకియాలలో ఎత్తులకు పై ఎత్తులు సహజం అధికార ప్రతిపక్ష పార్టీలు మధ్య వ్యూహ ప్రతి వ్యూహాలు ప్రత్యర్ధి వ్యూహాలకు అందకండా ప్రణాళికలు ఉంటాయి. కానీ శ్రీకాకు ళం జిల్లాలో మాత్రం స్వపక్షంలో మంత్రులుగా ఉన్న బాబాయ్ అబ్బా యిలు సిక్కోలు టిడిపి కీలక నేతను టార్గెట్ చేస్తున్నారట. బలమైన సామాజిక వర్గానికి చెందిన ఆ నేతకు అడుగడుగునా అడ్డు ప డుతున్నారట ఆ నేతకు నీడల చిన్న పొరపాటున కూడా భూతద్దంలో చూపించే ప్రయత్నం చేస్తున్నారట ఇంతకీ ఎవరా నేత.... శ్రీకాకుళం జిల్లా లో టిడిపికి కష్టకాలంలో అండగా నిలబడ్డ వ్యక్తులలో కూన రవి కుమార్ ఒకరు జిల్లా పార్టీ అధ్యక్షుడిగా తనదైన శైలిలో నాటి వైసిపి ప్రభుత్వాన్ని ఎండగడుతూ ఈ క్రమంలో పదుల సంఖ్య లో పోలీసు కేసులు సైతం ఎదుర్కొన్నారు. టిడిపిలో కీలక వ్యక్తిగా మారిన ఎమ్మెల్యే కూన రవికుమార్ , పార్టీ అధికారంలోకి వచ్చాక అధిష్టానం లైట్ తీసుకుందట.

బలమైన సామాజిక వర్గానికి చెందిన కూన రవికుమార్ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత మంత్రి పదవి వస్తుందని ఆశించి చివరి క్షణంలో చేజారి పోయినది పొలిటికల్ గా మరో మెట్టు ఎక్కకుండా సర్వశక్తులు ఒడ్డి అడ్డుకుంటున్నారట ఆమంత్రులు. మంత్రి పదవి ఆశించి బంగపడ్డ కూనకు అధిష్టానం మంచి కార్పొరేషన్ పదవిని అందిస్తుందని బావించారు. కానీ తాము ఉండగా జిల్లాలో మరో పవర్ సెంటర్ ఎందుకు అనుకున్నారో ఏంటో తమ పలుకుబడితోసక్సెస్ పుల్ గా అడ్డుకున్నారట. ఏ పదవి దక్కుండా మాజీ ప్రభుత్వ విప్ కూన రవికుమార్ ను త్రొక్కే ప్రయత్నం చేస్తున్నారట బాబాయ్ అబ్బాయ్. సిక్కోలు టిడిపిలో అంతర్గత పోరు సరా మామూలే.

దశాబ్దాలుగా ఆ విభేదాలు కొనసాగుతూ వచ్చాయ్ , కిమిడి కళా వెంకట్రావ్ గ్రూప్ వర్సెస్ కింజరాపు ప్యామిలీగా ఉండేది 2024 సార్వత్రిక ఎన్నికల్లో కళా వెంకట్రావు విజయనగరం నుంచి పోటీకి దించిన అధిష్టానం పూర్తిగా విజయనగరం కే పరిమితం అయ్యారు కళా వెంకట్రావు ఇప్పుడు కళా వెంకట్రావు ప్లేసును భర్తీ చేస్తూ కూన వర్సెస్ కింజరాపు వార్ నడుస్తుంది అని గుసగుసలు వినిపిస్తున్నాయి నేడు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలలో మంత్రులుగా ఉన్న రామ్మెహన్‌నాయుడు , అచ్చెంనాయుడులు పొలిటికల్ గా మరో పవర్ సెంటర్ తయారు కాకుండా జిల్లాలో జాగ్రత్త పడుతున్నారట.

మిగతా 2లో







2

-వెన్నెలపాలెంలో రోడ్లు గుంతలు పూడ్చే కార్యక్రమంలో పాల్గొన్న సీఎం

-రోడ్డు రోలర్ తో రహదారి చదును చేసిన వైనం

## గత ముఖ్యమంత్రి రోడ్లపై ఈత కొలనులు ఏర్పాటు చేశారు



## నక్కపల్లి వద్ద స్టీల్ ప్లాంట్

రూ.70వేల కోట్లతో నిర్మాణం

ముందుకొచ్చిన ఆర్సెలార్ మిట్టల్ స్టీల్స్

2029 నాటికి నిర్మాణం పూర్తి

నక్కపల్లి సభలో చంద్రబాబు ప్రకటన

2

## రుషికొండలో భవనాలు ప్రజాధనం వృధా





-రుషికొండ ప్యాలెస్ ను పరిశీలించిన చంద్రబాబు

-నేను చాలా దేశాలు తిరిగాను కానీ ఇంత లగ్జరీ చూడలేదు

-చాలా ఆశ్చర్యంగా ఉంది ఎక్కడ్నించి చూసినా సీ వ్యూ కనిపించేలా కట్టారు

-ఇలాంటి లగ్జరీని కలలో కూడా ఊహించలేము: సీఎం చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,విశాఖ

సీఎం చంద్రబాబు విశాఖలో రుషికొండ భవనాలను పరిశీలించారు. అనంతరం అక్కడే మీడియా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, రుషికొండపై కట్టిన భవనాలు చూశాక ఆశ్చర్యం, ఉద్వేగం కలిగాయని పేర్కొ న్నారు. టూరిజం డెవలప్ మెంట్ కోసమే ఈ భవనాలు నిర్మించినట్టు గత ప్రభుత్వంలో అనేకసార్లు చెప్పారని, కానీ ఢిల్లీ పెద్దలు వచ్చినప్పుడు విశాఖలోని నేవీ అతిథి గృహంలోనే బస చేస్తుంటారని తెలిపారు. మరి ఎందుకు, ఎవరి కోసం రుషికొండ భవనాలు కట్టినట్టు? అని ప్రశ్నించారు. ఒక వ్యక్తి స్వార్థం కోసమే రుషి కొండ ప్యాలెస్ కట్టారని ఆరోపించారు.బాత్ టబ్ కోసం రూ.36 లక్షలు ఖర్చు చేశారని, గజపతి బ్లాక్ లో ఆఫీస్ కాంప్లెక్స్ కట్టారని వివరించారు. వీళ్లకు ఎక్కడ్నించి చూసినా సముద్రం వ్యూ కనిపించాలని, ఆ మేరకే భవనాలు కట్టారని చంద్రబాబు వెల్లడించారు. తన ప్యాలెస్ లన్నింటిలోకి ఇక్కడే అదిరిపోయే లగ్జరీ కనపడాలని కట్టించుకున్నట్టుందని వ్యాఖ్యానిం చారు. రుషికొండ భవన సముదాయంలోని కళింగ బ్లాక్ లో 300 మంది పట్టే కాన్ఫరెన్స్ హాల్ కట్టారని తెలిపారు. "రాజులు కూడా ఇలాంటి ఆఫీసులు కట్టుకుంటారని నేను అనుకోవడంలేదు... వాళ్లకు ఇన్ని తెలివితేటలు లేవు. ఆ కారిడార్ చూస్తుంటే అమెరికా వైట్ హౌస్ లో కూడా అలాంటిది ఉండదేమో అనిపించింది. మన రాష్ట్రపతి భవన్ లోనూ లేదు... రాష్ట్రపతి భవన్ లో ఉన్నది చిన్న కారిడారే... మేం ఢిల్లీ వెళ్లినప్పుడు చూస్తుంటాం...

మిగతా 2లో

## గుంతల రహిత రహదారుల కోసం ప్రభుత్వం శ్రీకారం!

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్

2





## అమరావతిలో త్వరలోనే కేంద్ర సంస్థల నిర్మాణాలు: సీఆర్‌డీఏ

2



## ఉచిత సిలిండర్లు అని గప్పాలు కరెంట్ ఛార్జీల పెంపుతో వాతలు

2

- ప్రభుత్వంపై ఎక్స్ ఖాతాలో షర్మిల చేసిన పోస్ట్

ప్రజాభూమి

## పరిశ్రమదారుల్లో విశ్వాసాన్ని నింపిన మంత్రి లోకేశ్ అమెరికా టూర్

మొదటిపేజీ తరువాయి

మూలపేట, కాకినాడ గేట్ వే, మచిలీపట్నం, రామాయపట్నంలో 4 కొత్త పోర్టులు అందుబాటులోకి వస్తాయన్నారు. పరిశ్రమల అవసరాలకు తగ్గట్లుగా మానవ వనరులను సిద్ధం చేసేందుకు దేశంలోనే తొలిసారిగా స్కిల్ సెన్సస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అమరావతిలో ఏర్పాటు చేసే ఏఐ యూనివర్సిటీలో అంతర్జాతీయ స్థాయి నిపుణులు తయారవుతారని వివరించారు. పెట్టుబడులకు అన్నివిధాలా అనుకూలమైన వాతావరణం నెలకొన్న ఏపీని ఒకసారి సందర్శించాల్సిందిగా లోకేశ్ అమెరికా పారిశ్రామిక వేత్తలకు విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో ఫాక్స్ కాన్ సిటీని ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో విజయవాడకు వచ్చిన హెచ్‌సీఎల్ సంస్థ ప్రతినిధులతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యాక, మరో 15వేల ఉద్యోగాలు కల్పించేలా సంస్థను విస్తరించేందుకు ఆ సంస్థ సిద్ధమైంది.

# సిక్కోలు టీడీపీలో కలకలం

మొదటిపేజీ తరువాయి

అందులో బాగంగానే అధినేత బాబు వద్ద తమ పలుకుబడిని కూన రవికుమార్ కు వ్యతిరేకంగా ఉపయోగిస్తున్నారన్నది జిల్లా తెలుగు తమ్ముళ్ల మాట ఈ మధ్యన శ్రీకాకుళం జిల్లాలో జరుగుతున్న ఇసుక మాఫియాను కూడా జిల్లా వ్యాప్తంగా జరుగుతున్నప్పటికీ ఒక్క కూన రవికుమార్ నియోజకవర్గంలో జరుగుతున్నట్లు కొంతమంది వ్యక్తులను ప్రోత్సహించి కూన రవి మీద పదేపదే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయించి అధినాయకుడు చంద్రబాబు నాయుడు దగ్గర రవి కుమార్ గ్రాఫ్ ను పూర్తిగా తగ్గించాలి అని దృఢ సంకల్పంతో రవికుమార్ కు వ్యతిరేకంగా ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారని కూడ రవికుమార్ అనుచరులు సోషల్ మీడియా వేదికగా గగ్గోలు పెడుతున్న పరిస్థితి జిల్లాలో నెలకొన్నది.శ్రీకాకుళం జిల్లా రాజకీయాలలో కుల ప్రధాన్యత అధికం కాలింగ , వెలమ తూర్పుకాపుల హవానడుస్తుంది. ఈ మూడు బిసి కులాల మధ్య ఆదిపత్యం నడుస్తుంది. మాజీ స్పీకర్ తమ్మినేని పై విజయం సాదించడంతో కూన రవికుమార్ కు క్యాబినెట్ బెర్త్ కన్ఫర్మ్ అయింది అని అనుకున్నారంతా.. కానీ అనూహ్యంగా కింజరాపు ఫ్యామిలిలో కేంద్ర రాష్ట్ర మంత్రి పదవులు పొందారు.

అమాత్య యోగం దక్కని కూనరవికుమార్ కు మంచి నామినేటెడ్ పోస్ట్ లభిస్తుందని ఆశించారు. కానీ అనుకున్నది ఒకటి అయ్యింది మరొకటి చందాన , ప్రధాన కార్పోరేషన్లు చైర్మెన్ పదవులు ఒక్కొటి కట్టబెట్టెస్తున్నారు అధినేత. పార్టీ కష్టకాలంలో అండగా నిలబడిన కూనకు పార్టీ అధినాయకత్వం జలక్ ఇస్తుందని తమ్ముళ్లు చెవులు కొరుక్కుంటున్నారట. రవికి పదవులు అందినట్టే అంది చేజారటం వెనుక అదృశ్య హస్తాలు శ్రీకాకుళం జిల్లాకే చెందిన మంత్రులుగా బావిస్తున్నారు కూన అభిమానులు. రానున్న రోజుల్లో శ్రీకాకుళం తెలుగుదేశంలో ఎలాంటి రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటావో కింజరాపు కూన వార్ ముగింపు ఎప్పుడు పలకబోతుందో అని ఆసక్తిగా శ్రీకాకుళం ప్రజలు ఎదురుచూస్తున్నారు రెండవ విడత కార్పోరేషన్ పదవుల్లో కూన రవికుమార్ కు అవకాశం వచ్చేనా లేదా మంత్రుల పనితీరు బాగోలేదని అధినాయకుడు నలుగురు మంత్రులు టార్గెట్ చేశారని వస్తున్న వార్తలు నిజమైతే రానున్న మంత్రివర్గ విస్తరణలో కూన రవికుమార్ కు మంత్రి యోగం దక్కేన జిల్లాలో బలమైన సామాజిక వర్గం కల నెరవేరేనా టిడిపి పార్టీ అధినేత మనసులో ఏముందో , జిల్లాలో పార్టీని ముందుకు నడిపించడంలో ఎలాంటి ప్రణాళికలు ఉన్నాయన్నది వేచి చూడాల్సిందే.

# గత ముఖ్యమంత్రి రోడ్లపై ఈత కొలనులు ఏర్పాటు చేశారు

ప్రజాభూమిప్రతినిధి,అనకాపల్లి

అనకాపల్లి జిల్లాలో శనివారం సీఎం చంద్రబాబు పర్యటించారు. వెన్నెలపాలెంలో రహదారిపై ఉన్న గుంతలు పూడ్చే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు వెంట మంత్రులు అనిత, కొల్లు రవీంద్ర, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రం లోని రోడ్లు నరకానికి రహదారిగా మారా యని మండిపడ్డారు. రహదారులు ఈ దుస్థితికి రావడానికి గత పాలకులే కారణమని, గత ముఖ్యమంత్రి రోడ్లపై ఈత కొలనులు ఏర్పాటు చేశారని ఎద్దేవా చేశారు. రహదారులు అభివృద్ధికి చిహ్నం అన్నారు చంద్ర బాబు. సంక్రాంతి లోపు రోడ్లపై ఉన్నటువంటి గుంతలన్నీ పూడ్చాలని అధికారులకు సూచించా రు. గుంతలు లేని రోడ్లే తమ లక్ష్యమని అన్నారు చంద్రబాబు. రహదారులు బాగుంటేనే పరిశ్రమలు వస్తాయని చెప్పారు.రహదారులు బాగుంటేనే వ్యాపారాలు కూడా జరుగుతాయన్నారు. రాష్ట్రంలో రౌడీ రాజకీయాలు వద్దని.. అభివృద్ధి రాజకీయాలు కావాలన్నారు. 2014 – 19లో రహ దారులు ఎలా ఉండేవో గుర్తుకు తెచ్చుకోవాలని అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 24 వేల కిలోమీ టర్ల సిమెంట్ రోడ్లు వేసామని అన్నారు. రాష్ట్రంలోని రహదా రులపై గుంతలు లేకుండా చూసే బాధ్యత మాది.. రాష్ట్రంలో మళ్లీ భూతం రాకుండా చూసే బాధ్యత ప్రజలదని అన్నారు చంద్రబాబు. శ్రీకాకు ళం జిల్లాలో ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తూ, ఓ ఇంట్లో సిలిండర్ డెలివరీ ఇచ్చి, స్వయంగా టీ తయారుచేసిన చంద్రబాబు... మరింత ఆశ్చర్యానికి గురిచేస్తూ రోడ్డు రోలర్ డ్రైవర్ అవతారమెత్తారు. కొద్దిదూరం పాటు రోడ్డు రోలర్ నడిపి రోడ్డును చదును చేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట రోడ్డు రోలర్ పై హోంమంత్రి అనిత కూడా ఉన్నారు. చంద్రబాబు తనదైన శైలిలో అందరికీ విక్టరీ సింబల్ తో అభివాదం చేస్తూ, రోడ్డు రోలర్ నడుపుకుంటూ ముందుకు వెళ్లారు.

# రుషికొండలో భవనాలు ప్రజాధనం వృధా

మొదటిపేజీ తరువాయి

నాడు బ్రిటీష్ వాళ్లు ప్లాన్ చేశారు కానీ, అది చాలా చిన్న కారిడార్. వాళ్ల పీఏలకు కూడా రూములు కట్టుకున్నారు, పెద్ద కాన్ఫరెన్స్ హాల్ పక్కనే చిన్న కాన్ఫరెన్స్ హాళ్లు కట్టుకున్నారు. ఇప్పుడు గుండె చెదిరిపోయే వాస్తవాలు బయటికి వస్తున్నా యి... ఏకంగా 100 కేవీ సబ్ స్టేషన్, 200 టన్నుల సెంట్రల్ ఏసీ ఏర్పాటు చేశారు. గతంలో షాండ్లియర్లు చూశాం... ఇక్కడ ఫ్యాన్సీ ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. ఇక్కడ పనిచేసే సిబ్బంది, సర్వెంట్ల కోసం ఒక పెద్ద బ్లాక్ కట్టారు. ఇలాంటివి కలలో కూడా ఊహించలేం. నాకు చాలా ఆశ్చర్యం వేస్తోంది. నేను చాలా దేశాలు తిరిగాను కానీ, ఈ దొంగలకు ఇంత ఇన్నోవేషన్ ఎలా వచ్చిందో అర్థం కావడంలేదు. మంచి నీళ్ల మాదిరిగా డబ్బులు ఖర్చు పెట్టారు. అవి వాళ్ల సొంత డబ్బులు కాదు. అన్ని నిబంధనలను ఉల్లంఘించారు. హైకోర్టును, ఎన్జీటీని, కేంద్ర ప్రభుత్వాన్ని కూడా మభ్యపెట్టారు. అధికారులను కూడా మభ్యపెట్టారు. ఇప్పుడవన్నీ కరెక్టుగా విచారణ జరిగితే ఎంతోమంది ఎగిరిపోతారు. ఇతడు ఒక దుర్మార్గుడు, ఒక కరడుగట్టిన నేరస్తుడు... అందుకే నేను అనేది ఎస్కోబార్ అని. ఇలాంటి వాళ్లు రాజకీయాల్లో ఉండాలా అనేదానిపై చర్చ జరగాలి. పేదలకు, పెత్తందార్లకు మధ్య యుద్ధం అంటాడు... పేదల పేరు చెప్పి ఇలాంటి విలాసవంతమైన భవనాలు కట్టుకుంటాడు. మనం చేసే పని తప్పా, ఒప్పా అనేది మనస్సాక్షి చెబుతుంది... అలాంటిది మనస్సాక్షిని కూడా లెక్కచేయని పరిస్థితికి వచ్చాడు" అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు.

# రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు కూటమి ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే మామిడి గోవిందరావు**

ప్రజాభూమి,పాతపట్నం:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన గుంతలు లేని రోడ్లు సాధనగా ప్రభుత్వం ముందు అడుగు కార్యక్రమంలో భాగంగా నేడు పాతపట్నం నియోజ కవర్గం మెలియాపుట్టి మండలం పట్టుపురం గ్రామం నుండి కొసమాల వరకు టెంకాయ కొట్టి పనులు ప్రారంభించిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మొదలుపెట్టిన ఈ మహత్తర కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో ప్రతి రోడ్డు గుంతలమయం లేకుండా చూస్తామని, గుంతలు లేని రోడ్లు తమ ప్రభుత్వ లక్ష్యం అని మామిడి గోవిందరావు గారు తెలిపారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# నక్కపల్లి వద్ద స్టీల్ ప్లాంట్

ప్రజాభూమిప్రతినిధి,అనకాపల్లి

నక్కపల్లి వద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు.. ఈ ప్లాంట్ నిర్మించేందుకు పెట్టుబడిదారులు ముందుకొచ్చారని చెప్పారు.. రూ.70వేల కోట్లతో నక్కపల్లి వద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అవుతుందని,. అక్కడ ఒక పెద్ద సిటీనే డెవలప్ అవ్వబోతుందని వెల్లడించారు.నక్కపల్లిలో ఈరోజు జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ... ఈ స్టీల్ ప్లాంట్ ప్రకటన చేశారు.. ఇదిలా ఉండగా, ఆర్సెలార్ మిట్టల్ స్టీల్స్, జపాన్‌కు చెందిన నిప్పన్ స్టీల్స్ కలిసి రాష్ట్రంలో రూ.70,000 కోట్ల పెట్టుబడితో అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు సంసిద్దత వ్యక్తం చేశాయి. అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద బల్క్ డ్రగ్ పార్క్ కోసం గతంలోనే రాష్ట్ర ప్రభుత్వం 2,200 ఎకరాలు భూసేకరణ చేసిందన్నారు. ఆ భూమిని తమకు కేటాయించాలని ఆ రెండు కంపెనీలు విజ్ఞప్తి చేయగా సీఎం చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి వారికి ఓకే చెప్పారు. భూమి అందుబాటులో ఉంటే వెంటనే ప్లాంట్ నిర్మాణ పనులు ప్రారంభించి 2029 జనవరి నాటికి మొదటి దశ నిర్మాణ పనులు పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభించగలమని తెలిపాయి.ఈ ప్లాంట్ నిర్మాణ పనుల ద్వారానే 25,000 మందికి ఉద్యోగాలు, ఉపాధి లభిస్తుందని, ప్లాంట్‌లో ఉత్పత్తి ప్రారంభిస్తే 20,000 మందికి ఉద్యోగాలు లభిస్తాయని మిట్టల్ స్టీల్స్ తెలిపింది. మొదటి దశలోనే రూ.70,000 కోట్లు పెట్టుబడి ఇన్ని వేలమందికి ఉద్యోగాలు, ఉపాధి కల్పించేందుకు అవకాశం ఉండటంతో చంద్రబాబు నాయుడు వాటికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.మొదటి దశ ప్లాంట్‌లో ఏడాదికి 7.3 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి సామర్థ్యంతో నిర్మించాలని ఆ రెండు సంస్థలు ప్రతిపాదించాయి. ఈ కొత్త స్టీల్ ప్లాంట్‌కి ఒడిశా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుంచి ముడి ఇనుము సరఫరా చేసుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి మిట్టల్, నిప్పన్ కంపెనీలు.. ఇప్పటికే ఎన్ఎండీసీ తదితర సంస్థలతో ఒప్పందాలు చేసుకొని విశాఖలో గల తమ పిల్లెట్స్ తయారీ పరిశ్రమకి ముడి ఇనుము దిగుమతి చేసుకుంటున్నాయి.దీంతో నక్కపల్లి వద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే దానికి ముడి సరుకుగా ఈ పిల్లెట్స్ అందించగలవు. వాటితో పాటు ఒడిశా, ఛత్తీస్‌ఘడ్ నుంచి ముడి ఇనుము కూడా ఏర్పాటు చేసుకోగలవు. దీని కోసం అవి నక్కపల్లికి సమీపంలో ఓ పోర్ట్ కూడా నిర్మించడానికి 3,000 మీటర్ల పొడవునా సముద్రతీరాన్ని కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాయి. అంటే ఆ పోర్ట్ నిర్మాణం, నిర్వహణ ద్వారా కూడా వేలాదిమందికి శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగాలు, ఉపాది లభించబోతున్నాయి. దీనికి కూడా చంద్రబాబు ఆమోద ముద్రవేశారు.మొదటి దశ నిర్మాణ పనులు పూర్తయ్యి ఉత్పత్తి ప్రారంభించేలోగా ప్లాంట్‌లో పనిచేసే ఉద్యోగుల కోసం ఓ టౌన్ షిప్ కూడా నిర్మించాలని భావిస్తోంది. దాని కోసం మరో 440 ఎకరాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరాయి. ఇక మొదటి దశ ప్లాంట్‌లో ఉత్పత్తి మొదలవగానే దానికి సమీపంలోనే సుమారు రూ.లక్ష కోట్ల పెట్టుబడితో ఏడాదికి 10.5 టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో మరో ప్లాంట్‌లో ఏర్పాటు చేయాలనుకుంటున్నట్లు మిట్టల్, నిప్పన్ కంపెనీలు ప్రభుత్వానికి తెలిపాయి. అప్పుడు దాని కోసం మరో 8,800 ఎకరాలు అవసరం ఉంటుందని తెలిపాయి. ఈ ప్రతిపాదనను ఆమోదించిన చంద్రబాబు నేడు అధికారికంగా నక్కపల్లి సభలో ఈ స్టీల్ ప్లాంట్ నిర్మాణం గురించి ప్రకటన చేశారు.. అలాగే మిట్టల్ స్టీల్ తో త్వరలోనే ఈ మేరకు ఎంఒయు చేసుకుంటామని చంద్రబాబు చెప్పారు.

# గుంతల రహిత రహదారుల కోసం ప్రభుత్వం శ్రీకారం!

ప్రజాభూమి, రామచంద్రపురం

గుంతలు రహిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్ తెలిపారు. శనివారం ఆయన కే .గంగవరం గ్రామంలో గుంతలు రహిత ఆంధ్ర ప్రదేశ్ వారోత్సవాలు కార్యక్రమంలో పాల్గొని 30 లక్షల రూపాయల నిధులతో కేఏఎన్ఎఫ్ రోడ్ 32 కిమి నుంచి 34 కి మీ మధ్య గల రోడ్డులో గుంతలు పూడ్చే కార్యక్రమానికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో ఎక్కడ చూసినా రోడ్లు గుంతలమయంగా తయారయ్యాయన్నారు. రామచంద్రపురం నియోజక వర్గంలో 6 కోట్ల 55 లక్షల రూపాయల నిధులతో 21 రోడ్లను గుంతలు లేకుండా పూడ్చుడానికి, ఒక లేయర్ తారు వేయడానికి నిర్ణయించి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.త్వరలో టెండర్లు పిలిచి నెల రోజుల్లో పనులన్నీ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ డీ ఈ టి వి సూర్యనారాయణ, జే ఈ వి వెంకట రమణ,కే గంగవరం తహసిల్దార్ మృత్యుంజ్యరాజ్ ,ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అలికాం రోడ్డు ప్రారంభం

శ్రీకాకుళం, ప్రజాభూమి :



గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మో హన్ నాయుడులు అన్నారు. రూరల్ మండలం అలికం పంచాయతీ పరిధిలో 12 లక్షల రూపా యలతో రోడ్డు నిర్మాణానికి కేంద్ర మంత్రి రామ్మో హన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చం నాయు డులు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోవడంతో గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. రాష్ట్రంలోని రోడ్లన్నీ గుంతల మయంగా మారి రహదారులు నరక ప్రాయంగా మారాయని చెప్పారు. కూటం ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా అందుతుందని వివరించారు. గ్రామ సభలు నిర్వహించి ప్రజల సమస్యలను పూర్తిస్థాయిలో తెలుసుకోవడం జరిగిందని, పల్లె పండగ ద్వారా ప్రాధాన్యత క్రమంలో ఆ పనులకు శంకుస్థాపనలు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ పీఏ పంతులు కుటుంబానికి ఆర్థిక సహాయము

టెక్కలి, ప్రజాభూమి :



ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు పిఏ పంతులు కుటుంబానికి శనివారం ఆర్థిక సహాయం అందించారు. టెక్కలి, పలాస ప్రెస్ క్లబ్ సంయుక్తంగా పీఏ పంతులు సతీమణి దుర్గా సత్యనారాయణమ్మ కు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ ఈశ్వరరావు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ కి వ్యవస్థాపక అధ్యక్షుడిగా, ఎన్నో సేవలందించారని, జర్నలిస్టు ఉద్యమంలో ఆయన తొలి తరం జర్నలిస్టుగా గుర్తింపు పొందారన్నారు. టెక్కలి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బెండి నర్సింగరావు మాట్లాడుతూ ఎంతోమంది యువ జర్నలిస్టులకు పీఏ పంతులు మార్గదర్శకత్వం వహించారు అన్నారు. ఆయన లోటు తీర్చలేమని అన్నారు. జర్నలిస్ట్ మోహన్ రావు, టెక్కలి జర్నలిస్టు బృందం రాంజీ, బాలకృష్ణ , రమేష్ తదితరులు హాజరయ్యారు.

# అమరావతిలో త్వరలోనే కేంద్ర సంస్థల నిర్మాణాలు: సీఆర్‌డీఏ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాజధానిలో చేపట్టే ప్రాజెక్టులపై రైతులకు సీఆర్‌డీఏ అవగాహన సదస్సు నిర్వహిం చింది. ఈ సదస్సులో రైతులతో సీఆర్‌డీఏ అధికారులు, ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ప్రతినిధులు భేటీ అయ్యారు. రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులను, ఐకాస నేతలను ఈ సమావేశానికి ఆహ్వా నించి అధికారులు వారి నుంచి అభిప్రా యాలు తీసుకున్నారు. వీలైనంత త్వరగా అమ రావతి నిర్మాణం చేపట్టాలని, చదువుకున్న యువతకు, మహిళలతో పాటు కూలీలకు ఉద్యోగాలు ఇవ్వాలని రైతులు కోరారు. అమరావతి ప్రాంతాన్ని జిల్లాగా పరిగణించాలని కోరారు.రైతుల సందేహాలను సీఆర్డీఏ కమిషనర్ కాటంనేని భాస్కర్ నివృత్తి చేశారు. అమరావతి నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకు, ఏడీబీ పెట్టిన నిబంధనలు వివరించారు. రైతులు చెప్పిన అంశాల్లో 80శాతం సీఆర్డీఏ ఒప్పందంలో ఉన్నాయని స్పష్టం చేశారు. అమరావతి ఉద్యమంలో పాల్గొన్న రైతులపై నమోదైన కేసులపై రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు త్వరలోనే నిర్మాణాలు ప్రారంభిస్తాయని వెల్లడించారు. రుణాలు ఇచ్చే వేళ ఇళ్లు కట్టాలని నిబంధన పెట్టారని వివరించారు. బయటినుంచి వచ్చేవారికి ఇళ్లు మంజూరు చేస్తామని సీఆర్‌డీఏ కమిషనర్ హామీ ఇచ్చారు.10 మిలియన్ డాలర్ల పెట్టుబడి వస్తే 1 మిలియన్ డాలర్ల రాయితీ ఇస్తారని కమిషనర్ భాస్కర్ వివరించారు. మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తామని ఇవన్నీ ఒప్పందంలో భాగమేనని స్పష్టం చేశారు. 90 శాతం కేంద్రసంస్థలు త్వరలోనే నిర్మాణాలు ప్రారంభిస్తాయని తెలిపారు. ఈ ఒప్పందాలు పూర్తయితే బ్యాంకులు ఇంకా రుణాలు ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నాయని తెలిపారు. దాదాపు రూ.30 వేల కోట్ల రుణం వచ్చే అవకాశం ఉందని కమీషనర్ వివరించారు. ఈ నెల 11న దిల్లీలో రుణాల మంజూరుపై సంతకాలు ఉంటాయని అన్నారు.భవిష్యత్తులోనూ మా సహకారం ఉంటుంది: రుణాలు వచ్చిన వెంటనే రాజధాని నిర్మాణం ప్రారంభిస్తామని ప్రపంచబ్యాంకు ప్రతినిధి గెరాల్డ్ తెలిపారు. అంతే కాకుండా అమరావతిలో భాగం అవుతున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఇది ప్రజా రాజధాని అని వారి భాగస్వామ్యం అవసరమని తెలిపారు. భవిష్యత్తులోనూ అమరావతికి మా సహకారం ఉంటుందని ప్రపంచబ్యాంకు ప్రతినిధి గెరాల్డ్ స్పష్టం చేశారు.

# ఉచిత సిలిండర్లు అని గప్పాలు

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:

కూటమి ప్రభుత్వం మొదలుపెట్టిన ఉచిత సిలిండర్ల పథకాన్ని, విద్యుత్ ఛార్జీల పెంపుతో ముడిపెట్టి తనదైన శైలిలో చంద్రబాబు సర్కార్ పై నిప్పులు చెరిగారు కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల. ఉచిత సిలిండర్లు ఇచ్చామని గప్పాలు కొట్టుకుంటున్న టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల ప్రభుత్వం మరోవైపు రాష్ట్ర ప్రజలకు విద్యుత్ ఛార్జీల వాత పెట్టిందని ఎద్దేవా చేశారు షర్మిల. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో షర్మిల చేసిన పోస్ట్ హాట్ టాపిక్ అవుతోంది. 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తూ పేద కుటుంబాల్లో దీపం పెట్టామని గఫ్ఫాలు కొట్టుకుంటున్న టీడీపీ, జనసేన, బీజేపీల కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల పెంపుతో సామాన్యులకు వాతలు పెడుతోందని షర్మిల విమర్శించారు. "ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాక్కోవడం అంటే" ఇదే మరి అంటూ చంద్రబాబు ప్రభుత్వం తీరును ఎండగట్టారు. ఉచిత సిలిండర్ల పథకం కింద ఏడాదికి రూ.2685 కోట్లు ఇస్తే.. అదే సమయంలో రాష్ట్ర ప్రజల వద్ద నుంచి కరెంటు బిల్లుగా ముక్కుపిండి అదనంగా వసూలు చేసేది రూ.6వేల కోట్లు. అంటే రాష్ట్ర ప్రజలపై రూ.3వేల కోట్లు అదనపు భారం పడుతుందని షర్మిల అభిప్రాయపడ్డారు.

దీపం - 2 కింద వెలుగులు పక్కన పెడితే .. కరెంటు బిల్లుల రూపంలో కుటుంబాల్లో కూటమి ప్రభుత్వం నింపేది కారు చీకట్లు. గత వైసిపి చేసిన పాపమే ఇదని, ఈ ప్రభుత్వానికి సంబంధం లేదని, బిల్లుల వసూళ్లకు అనుమతి ఇచ్చింది APERC తప్పు.. మేము కాదని, చెప్తున్నవి కుంటి సాకులు తప్ప మరోటి కాదు. గత ప్రభుత్వం 9 సార్లు చార్జీలు పెంచిందని, తాము అధికారంలోకి వచ్చాక.. ఒక్క రూపాయి కూడా అదనపు భారం మోపమని, అవసరం అయితే 35 శాతం చార్జీలు తగ్గిస్తామని హామీలు ఇచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. వైసీపీ ప్రభుత్వం 5 ఏళ్లలో 9 సార్లు చార్జీలు పెంచితే, మీరూ మొదలుపెట్టారు కదా. మీకు వాళ్లకు ఏంటి తేడా ? 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం రూ.35 వేల కోట్లు ప్రజలపై భారం మోపితే, మీరు కూడా భారం మోపడం మొదలు పెట్టారు కదా. మీకు వాళ్లకు ఏంటి తేడా. రూ.6వేల కోట్లు ప్రజలపై మోపడం భావ్యం కాదు. బీజేపీ కి మద్దతు ఇస్తున్నారు కదా... సాయం తీసుకురండి. ప్రభుత్వమే ఈ భారం మోయాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రజలపై సర్దుబాటు చార్జీల భారాన్ని మోపినందుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఈ నెల 5 న రాష్ట్ర వ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చిందని' వైఎస్ షర్మిల తెలిపారు.

ప్రజాభూమి
ఏలూరు

## ఉచిత గ్యాస్ బండ్లు పంపిణీ శాసనసభ్యులు- బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఉన్న హెచ్ పీ గ్యాస్ కంపెనీ నందు దీపం 2 కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు .పోలవరం నియోజకవర్గంలో దీపం – 2 పథకం ద్వారా అర్హులైన మహిళలకు....ఉచిత గ్యాస్ సిలిండర్ల ని అందజేసిన స్థానిక శాసనసభ్యులు చిర్రి బాలరాజు-ఈ కార్యక్రమం లో మండల జనసేన అధ్యక్షులు పసుపులేటి రాము , మండల టిడిపి అధ్యక్షులు సుంకవల్లి సాయి, బిజెపి జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ , గ్యాస్ డీలర్ పైదా దుర్గా , టిడిపి క్లస్టర్ ఇంచార్జి నాలి శ్రీను , బిజెపి మండల అధ్యక్షులు ప్రసాద్, దుర్గ మండల తాసిల్దార్ గౌడ్ మరియు ఎన్డీఏ పట్టణ, మండల,స్థానిక నాయకులు, మరియు ప్రభుత్వ అధికారులు గ్యాస్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మత్స్య సహకారసంఘం నూతన కార్యవర్గంఏకగ్రీవంగా ఎన్నిక

ప్రజాభూమి,టి.నరసాపురం.



మండలం లోని బొర్రంపాలెం మత్స్య సహకారసంఘం నూతన కార్యవర్గం ఎన్నిక మత్స్యశాఖ అభివృద్ధి అధికారి పి ఈశ్వర్ సమక్షంలో శనివారం జరిగింది. నూతన అధ్య క్షునిగా బత్తుల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఉపాధ్యక్షునిగా కొత్తూరి వేంకటేశ్వర రావు, కార్య దర్శిగా మల్కి సురేష్ లతో పాటు మరో 6 డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడ్డారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మత్స్య సహకార సంఘంలో ఉన్న 179 మంది సభ్యులకు అండగా ఉంటూ సంఘం అభివృద్ధికి కృషీ చేస్తామన్నారు.కార్యక్రమంలో సంఘ సభ్యులతో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గుంతలు లేని రోడ్లు సాధనగా కూటమి ప్రభుత్వం ముందడుగు శాసనసభ్యులు వనమాడి కొండబాబు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు సాధనగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శనివారం కాకినాడ జగన్నాధపురం అన్నమ్మ గాటి సెంటర్లో మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఏపీ, గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని కాకినాడ అర్బన్ నియోజక వర్గంలో ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఐదు సంవత్సరాల పాలనలో రోడ్ల నిర్మాణం, మరమ్మతుల గురించి పట్టించుకోక పోవడంతో రాళ్లు తేలి, గుంతలు ఏర్పడడంతో, రాకపోకలకు వాహన చోదకులు తీవ్ర అవస్థలు పడడం జరిగిందని, 2019 కు ముందు అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరైన రహదారులనూ కూడా వైసిపి ప్రభుత్వం విస్మరించిందని, మరమ్మతులకు ప్రతిపాదనలు పంపిన నిధులను విడుదల చేయకుండా పాలన సాగించిందని, నేడు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ శాఖ రోడ్ల మరమ్మతులకు తొలి విడతగా వంద రోడ్ల మరమ్మతుల పనులకు 826 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు సాయిబాబా రెడ్డి, కూటమి నాయకులు మల్లిపూడి వీరు, పాలిక నాని, గెడ్డం పూర్ణ చంద్రశేఖర్, మేడిశెట్టి చిన్ని, పెదపూడి కుమార్, కొక్కలగడ్డ గంగాధర్, కోపనాతి నాగకుమారి, పిల్లి శివకుమార్, సంఘాని నాగూర్, పాలెపు నాగరాజు, పాలిక సూర్య, కంది కృప, పెదపూడి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## గుంతలు లేని రోడ్లే కూటమి ప్రభుత్వ లక్ష్యం- కొప్పిశెట్టి వెంకటేష్

### ఉద్దండపురంలో గుంతలు పూడ్చే కార్యక్రమంలో పాల్గొన్న వెంకటేష్

ప్రజా భూమి నక్కపల్లి



పాయకరావుపేట నియోజక వర్గంలో గుంతలు లేని రోడ్లే లక్ష్యంగా హెూం మంత్రి అనిత రోడ్ల అభివృద్ధి పనులు చేపడుతున్నారని అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ మీడియాతో అన్నారు.ఈ సందర్భంగా ఆయన కూటమి నాయకులతో కలిసి మరమ్మత్తు పనులు నిమిత్తం ఉద్దండపురం నుండి తిరుపతి పాలెం రోడ్డు వరకు 14.5 లక్షల రూపాయల నిధులతో మంజూరైన అభివృద్ధి పనులకు ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ గుంతల రహిత రోడ్ల నిర్మాణమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు.వచ్చే సంక్రాంతి లోపు రాష్ట్రంలో ఎక్కడ కూడా గుంతలు లేని రోడ్లు నిర్మించడానికి కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు.గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలో రోడ్లు నరకానికి రహదారులుగా మారాయని,ఈ పరిస్థితికి గత పాలకుడు జగన్మోహన్ రెడ్డి కారణమని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో వైసీపీ పూర్తి స్థాయిలో కనుమరుగైపోతుందని కూటమి ప్రభుత్వం మాత్రమే అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్దండపురం కూటమి నాయకులు పొడగట్ల వెంకటరమణ,తుమ్మల వెంకటరమణ,తుమ్మల శ్యామ్ కిషోర్,అమలకంటి హరికృష్ణ,జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు,జనసేన మండల అధ్యక్షుడు వెలగా సుధాకర్,మండల కూటమి నాయకులు దేవర సత్యనారాయణ,కొప్పిశెట్టి బుజ్జి,నానేపల్లి రాఘవ, దార్ల కృష్ణ,గంట్యాడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూకు శుభాకాంక్షలు తెలియజేసిన దొమ్మా శ్రీను

ప్రజాభూమి గండేపల్లి



గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామ ఉపసర్పంచ్ దొమ్మా శ్రీను, మల్లేపల్లి కూటమి నాయకులు కలిసి టీటీడీ బోర్డ్ మెంబర్గా ఎంపికైన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను శనివారం ఇర్రిపాక శివాలయం వద్ద కలిసి, వెంకటేశ్వర స్వామి వెండి చిత్రపటాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉండమంట్ల వెంకటేశులు, నరవ శ్రీనివాస్, ఉండమంట్ల త్రిమూర్తులు,పిల్లా సత్తిబాబు, బలిరెడ్డి గణేష్, వల్లభ శెట్టి కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటు గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు నమోదు చేసుకోండి

ప్రజా భూమి, జీలుగుమిల్లి




గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలి సిఐటియు మండల కార్యదర్శి చిట్టి బొమ్మ కొండలరావు శనివారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు . భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన హెూట హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ముఖ్యంగా యువతి యువకులు వినియోగించు కోవాలని దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎక్కువగా యువతి యువకుల మీదే ఆధారపడి ఉందని ఆయన అన్నారు. ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్జెట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు మార్చిలో జరగనున్నా యని ఆ ఎన్నికల్లో 2021 వ సంవత్సరం అక్టోబర్ నాటికి డిగ్రీ పూర్తి చేసి ప్రొవిజనల్ లేదా ఒరిజినల్ డిగ్రీ సర్టిఫికెట్ పొందిన ప్రతి ఒక్కరూ నవబర్ 26వ తేదీ లోపు ఓట్లు నమోదు చేసుకోవాలని ,అందుకు డిగ్రీ ప్రొవిజనల్ లేదా ఓడి ఆధార్ కార్డ్ ,ఓటర్ ఐడి కార్డ్ ,పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఫార్మాట్ 18 అప్లికేషన్ పూర్తి చేసి గెజిటెడ్ ఆఫీసర్ తో సంతకాలు చేసి జీలుగుమిల్లి తాసిల్దార్ కార్యాలయంలో అందజేయాలని ఆయన కోరారు. ఆన్లైన్లో కూడా అప్లై చేసుకోవచ్చు అని ఎమ్మెల్సీ ఓట్లు కోసం సిఐటియు చిట్టి బొమ్మ కొండలరావు సిపిఎం నానాయకుల తెల్లం దుర్గా రావు ప్రచార నిర్వహిస్తున్నారు.

## షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం చెయ్యాలి

ప్రజాభూమి, వేలేరుపాడు



ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక డి ఎస్ సి నిర్వహించి, చట్టబద్ధత కల్పించాలని ఆదివాసి గిరిజన సంఘాలు కోరాయి, ఈ సందర్భంగా శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆ సంఘ నాయకులు ఈ విధంగా పేర్కొన్నారు. అరకు , మండపేట రా కదలి రా సభలో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు తాము అధికారంలోకి వస్తే సుప్రీం కోర్టులో పోరాడైన జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. ఈనెల 4న సోమవారం ఉదయం 9 గంటలకు, బుట్టాయిగూడెం శివాలయం దగ్గర నుండి జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఆఫీస్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందనీ . ఆదివాసీ సంక్షేమ పరిషత్,ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్,ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్,ఆదివాసీ నిరుద్యోగుల అసోసియేషన్.ఆదివాసీ ఐక్యకార్యాచరణ కమిటీ. జేఏసీఆదివాసీ సేన ఆధ్వర్యంలో జరుతున్న కార్యక్రమాన్ని అన్ని ఏజెన్సీ మండలాల బుట్టాయి గూడెం,జీలుగుమిల్లి, కుక్కు నూరు, పోలవరం, వేలేరుపాడు ఆదివాసి నిరుద్యోగులు, విద్యార్థులు మహిళలు , ఆదివాసి ప్రజలందరూ స్వచ్ఛంద గా. సంఘాల కు ,రాజకీయ పార్టీలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమం లో ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు సోడే సీతారామయ్య , ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు పొట్ల మోహన్ దొర , సోయం వెంకన్నబాబు , చింతం రవి ఆదివాసీ నిరుద్యోగులు పాల్గొన్నారు.

## ఈ నెల 17వ తేదీ కె.ఆర్.పురం ఐటిడిఎలో ఉపన్యాస పోటీలు

ప్రజాభూమి,బుట్టాయగూడెం

యువతలో సామాజిక సమస్యలపై అవగాహన కల్పించేందుకు కె.ఆర్.పురం ఐటిడిఎ లో నవంబర్17న ఉపన్యాస పోటీలు శ్రీకొవ్వాసు ముక్కయ్య (శ్రీ కొవ్వాసు సూరయ్య కుమారుడు) మెమోరియల్ ఆధ్వర్యంలో ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమము ద్వారా యువత, విద్యార్థులలో ఆలోచన, భావవ్యక్తీకరణ మరియు సామజిక స్పృహ వంటి అంశములపై అవగాన పెంపొందించుటకు తోడ్పడుతుందని అన్నారు. యువత ఈవేదిక ద్వారా సామాజిక సమస్యలు, వాటి పరిష్కారాల గురించి చర్చించడానికి అవకాశం కలిగిస్తున్నట్లు చెప్పారు. 15 ఏళ్ల నుండి 30 ఏళ్లలోపు వయస్సు గల యువత యువత పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. విద్యార్హత అవసరం లేదని, మొదటి పదిమంది ఉత్తమ ఉపన్యాసకులకు బహుమతులు అందజేయబడునని, 2025 ఆగస్టు9న కె ఆర్ పురం ఐటిడిఏ నందు జరుగు ఆదివాసీ దినోత్సవంలో అతిథి వక్తలుగా మొదటి వక్తలు ఆహ్వానించబడతారని చెప్పారు. ఈ పోటీలలోపాల్గొనే వారందరికీ కన్సోలేషన్ బహుమతులు అందిస్తామని తెలిపారు. ఈ పోటీలలో మొదటి అంశంగా ఆదివాసీ సాధికారత– సవాళ్లు మరియు పరిష్కారాలు, ధ్వితీయ అంశంగా ఆదివాసీ చట్టాలు మరియు హక్కులు– అమలు తృతీయ అంశంగా ఆదివాసీ మహిళల పేదరికం, ఆరోగ్యం మరియు విద్య సమస్యలు అనే అంశాలపై ఉపన్యాసాలు ఇవ్వవలసి ఉంటుందని వివరించారు. పోటీల నిర్వహణ సమయంలో బ్రేక్ ఫాస్ట్, లంచ్ స్నాక్స్,టీ,డ్రింక్స్, రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ పోటీలకుపరిశీలకులుగా, సలహాదారులుగా, కో–ఆర్డినేటర్లుగా

మొడియం శ్రీనివాసరావు, కుంజా నాగేశ్వరరావు, తెల్లం రాములు, మడకం వెంకటేశ్వరరావు, సరియం రామ్మోహన్, కాకి మధు, కుంజా శ్రీనివాస్, మొడియం రాంబాబు, కొవ్వాసు శ్రీనివాసరావు, సోదెం రాజు, కురసం దుర్గారావు, కుంజా కృష్ణం రాజు, జలగం రాంబాబు, తెల్లం లక్ష్మణ్, సోదెం ముక్కయ్య, ముచ్చిక రంజిత్, నడపాల సోమరాజు, పూనెం బుచ్చిరాజు, తెల్లం రామకృష్ణ, సున్నం శ్రీరాములు, కొవ్వాసు ఊసయ్య, గంగరాజు తెల్లం, కుంజా పోసియ్య, పాయం రమేష్, చిర్రి దేవరాజు, సరియం నాగేశ్వరరావు, పోలోజు మోహనరావు, కూరం సత్యనారాయణ, కుంజా నాగేంద్ర, పండు బాస్కరరావు, కూరం రమేష్, కుంజా రమేష్, కుంజా ప్రసాద్, కారం రాఘవ, జలగం సురేష్, బుద్దుల రాముడు, కూరం శ్రీను, తెల్లం బాబూరావు, వంజం ధర్మరాజు, పాయం పోసియ్య, కలుము నీలయ్య, మడివి నాగేశ్వరరావు, కొవ్వాసు శిరమయ్య, మొడియం గంగరాజు మహిళా పరిశీలకులు %ు% సలహాదారులు: జి. సీతారత్నం, మడకం లక్ష్మి, మడకం ప్రమీల, కొవ్వాసు అనసూర్య,ధనలక్ష్మి, తదితరులు వ్యవహరిస్తారని వివరించారు.

## లోపాలుంటే చర్యలు తప్పవు: ఇంచార్జ్ కలెక్టర్ డా.నిదిమీనా

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



మాతా శిశు మరణాలకు సరైన కారణాలు లేకపోయినా మరణాలలో ఇటువంటి లోపాలను గుర్తిస్తే సంబంధిత వైద్యులపై చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని ప్రభుత్వ వైద్యులు జవాబుదారీతనంతో సేవలందించాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా అన్నారు. ఈ ఏడాది జులై ,ఆగస్ట్ ,సెప్టెంబర్ మాసాలలో జిల్లాలో జరిగిన రెండు మాతా, నాలుగు శిశు మరణాలకు గల కారణాలపై శనివారం జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ నిధి మీనా కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ మాతా శిశు మరణాలపై పూర్తిస్థాయి సమీక్షా నిర్వహించి మరణాలకు గల కారణాలపై వైద్యులు ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా గర్భం దాల్చిన సమయం నుండి బిడ్డకు జన్మనిచ్చి ఎదిగేవరకు కంటికి రెప్పలా కాపాడి వారి పూర్తి ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినప్పుడే మరణాలను నివారించగలుగుతామన్నారు. జులై ,ఆగస్ట్ ,సెప్టెంబర్ మాసాలకు సంబంధించి నాలుగు శిశు మరణాలు, రెండు మాతృ మరణాలు సంభవించాయన్నారు. ఇందుకు గల కారణాలను సమీక్షిస్తున్నపుడు వైద్యులు సిబ్బంది ఎవరికివారు తమ తప్పేమిలేదని అంతా బాగానే చూసామని చెబుతున్నారని అటువంటప్పుడు మరణాలు ఎందుకు సంభవిస్తాయని అన్నారు. మాతా శిశు మరణాలకు కారణం ఎవరికివారు మాదికాదని మేము అంత బాగానే చూశామని చెప్పడం న్యాయం కాదన్నారు. ఇక నుండి ప్రతి కేసును సంక్షిప్తంగా సమీక్షించి నివారణ చర్యలను చేపట్టకపోతే సమావేశాలను నిర్వహించడంలో అర్థం లేదన్నారు. వైద్యం చేయడంలో వచ్చే పేరు ప్రఖ్యాతలు ఒక మరణంతో దిగజారిపోతాయని గుర్తించుకోవాలన్నారు. మరణించిన వారిలో నిరుపేదలైన కుటుంబాలకు చెందిన తల్లులు, శిశువులు ఉండడం బాధాకరమన్నారు. గర్భిణీ దాల్చిన వెంటనే రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసి వైద్య పరీక్షలను ఎప్పటికప్పుడు నిర్వహించి లోపాలను నివారించాలన్నారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే మరణాలు సంభవిస్తున్నాయనే భావన ప్రజల్లో కలగరాదన్నారు. మాతా శిశు మరణాలు పునరావృతం కాకూడదని, వైద్యుల నిర్లక్ష్యంతో మరణాలు సంభవించినట్లు గుర్తిస్తే సంబంధిత వైద్యాధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకునేందుకు కూడా వెనుకాడేది లేదని ఇంచార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా తెలిపారు.సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. యం. సుహాసిని, ఐసీడీఎస్ పీడీ జి. ఉమాదేవి, జిజిహెచ్ వైద్యులు డా. ఆర్. సౌజన్య, డా. సవిత, డా. మదీన అహ్మద్, సిద్ధార్థా మెడికల్ కళాశాల వైద్యురాలు డా. ఎన్ సుమతి, డిస్ట్రిక్ ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డా. అమృత, డిప్యూటి డియం అండ్ హెచ్ ఓ డా. హిందుమతి, టిబి యం హెచ్ ఓ డా. పద్మావతి, ఐసిడిఎస్ సిడిపివో జి మంగమ్మ, ఎం. నాగమణి, సూపర్వైజర్లు, ఏ ఎన్ ఎం లు పాల్గొన్నారు.

## గుంతల రహిత రాష్ట్రానికి మహా సంకల్పం- ముఖ్యమంత్రి ఆశయ సాధనకు అనుగుణంగా పనుల మంజూరు.

- **ఎన్టీఆర్ జిల్లాలో తొలి దశలో రూ. 7.71 కోట్లతో 54 పనులు మంజూరు.**
- **డిసెంబర్ 31లోగా పూర్తి చేసేందుకు చర్యలు.**
- **జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్.**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ఆంధ్రప్రదేశ్ ను గుంతల రహిత రహదారుల రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే మహా సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి ప్రత్యేకంగా గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని ప్రారంభించారని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా, విజయవాడ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ తెలిపారు. శనివారం విజయవాడ, ఆటోనగర్ లో జీఎస్టీ రోడ్డు నుంచి వీఎం రోడ్డు వయా ఆటో నగర్ రోడ్డులో ఆంజనేయ స్వామి ఆలయం వద్దజిల్లా రహదారులు, భవనాల శాఖ ఆధ్వర్యంలో రూ. 10 లక్షల అంచనా తో చేపట్టిన మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఏపీ కార్యక్రమం పనులను ఇంచార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిధి మీనా మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 1309 కిలోమీటర్ల పొడవైన రహదారులు ఉన్నాయని.. ఇందులో 876 కిలోమీటర్ల మేజర్ జిల్లా రహదారులు ఉన్నట్లు తెలిపారు. గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా తొలిదశలో జిల్లాలో రూ. 7.71 కోట్లతో 54 పనులు మంజూరు చేయడం జరిగిందని.. 352 కిలోమీటర్ల పరిధిలో పనులు జరగనున్నట్లు తెలిపారు. మైలవరం నియోజకవర్గంలో 14, తిరువూరు నియోజకవర్గంలో 12, జగ్గయ్యపేట నియోజకవర్గంలో 8, నందిగామ నియోజకవర్గంలో 13, విజయవాడ తూర్పు నియోజకవర్గంలో మూడు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో రెండు, విజయవాడ మధ్య నియోజకవర్గంలో రెండు పనులు చేపట్టనున్నట్లు వివరించారు.

డిసెంబర్ 31 నాటికి పనుల పూర్తి.. శాసనసభ్యులు గద్దె రామ్మోహన్

ప్రజల జీవితాల్లో రహదారులు అనేవి చాలా కీలకమైనవి అని.. గుంతలు లేని రహదారుల కోసం గౌరవ ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రకటించి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించినట్లు విజయవాడ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ అన్నారు. గత ఐదేళ్ల కాలంలో రహదారులు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని దీనివల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. చాలా ముఖ్యమైన రహదారులు సైతం నిర్లక్ష్యం చేశారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గుంతలు లేని రహదారులు కార్యక్రమం కింద ప్రారంభించిన పనులను డిసెంబర్ 31 లోగా పూర్తి చేసేందుకు పటిష్ట ప్రణాళికతో పనిచేస్తున్నట్లు తెలిపారు. దాదాపు లక్ష మంది కార్మికులు పనిచేసే ఆటో నగర్ లో కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఎక్కడ చిన్న గుంత కనిపించినా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యత వహించాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారని దీన్ని బట్టి కార్యక్రమానికి ఆయన ఇచ్చిన ప్రాధాన్యాన్ని అర్థం చేసుకోవచ్చు అని పేర్కొన్నారు. ప్రతి జిల్లాలోనూ ఈ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని శాసన సభ్యులు గద్దె రామ్మోహన్ తెలిపారు.

కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో కె.చైతన్య, ఆర్ అండ్ బి ఎస్ఈ టి.సత్యనారాయణ, ఈఈ ఎన్. కృష్ణ నాయక్, డీఈఈ శశిభూషణ్, 4బీ కన్స్ట్రక్షన్ గుత్తేదారు తుమ్మల జగదీష్, ఐలా మాజీ చైర్మన్ సుంకర దుర్గాప్రసాద్, స్థానిక నేతలు గొల్లపూడి నాగేశ్వరరావు, కె.ఆంజనేయ వాసు, జాస్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గిన్నిస్ బుక్ అవార్డు గ్రహీత స్వప్నికకు ఘన సత్కారం చేసిన మాదిగ ఉద్యోగుల సంఘం..

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణానికి చెందిన కొండెపోగు స్వప్నిక తండ్రి లివింగ్స్టన్ (క్రోచెట్స్ )అల్లికలలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన సంగతి మనకు తెలిసిందే. ఈ సందర్భంగా గిన్నీస్ బుక్ అవార్డు గ్రహీత స్వప్నిక ను మార్కాపురం మాదిగ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మార్కాపురం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఘనంగా సత్కరించి, దుష్యాలతో, మరియు మెమొంటోళ్లతో. అభినందించారు.ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సంఘం ప్రకాశం జిల్లా వైస్ ప్రెసిడెంట్ బీ. జీవరత్నం, మార్కాపురం శాఖ ప్రెసిడెంట్ ఎం. ఏలియా, సెక్రెటరీ ఆర్. సంజీవరావు .కోశాధికారి.యం.ప్రసాద్, రాష్ట్ర నెంబర్ సి.ఎస్. కుమార్, స్టేట్ మెంబర్ పందిటి కాశీ రావు, గౌరవ అధ్యక్షులు ఆనోజ్ రావు, వైస్ ప్రెసిడెంట్ కొండయ్య, రిటైర్డ్ ఎమ్మార్వో.జి. జైపాల్, ఎం ఈ ఎఫ్ ఎంఆర్పిఎస్ ఎంఎస్పి కార్యవర్గ సభ్యులు స్వప్నిక కుటుంబ సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొని ఆమెను అభినందించారు.

## రోడ్డు మధ్యలో గుంతలు పూడ్చటం, కల్వర్టుల నిర్మాణానికి శ్రీకారం.

### - సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు

ప్రజా భూమి ప్రతినిధి
రాజమహేంద్రవరం



రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి పై దృష్టి సాధించిందని ఇందులో భాగంగా నిత్యం రద్దీగా ఉండే రహదారులను మెరుగుపరిచే విధంగా చర్యలు చేపట్టిందని సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు ) తెలియజేశారు.శనివారం ఉదయం "మిషన్ పాటోల్ ఫ్రీ ఏపీ" కార్యక్రమం కంబాల చెరువు దగ్గర దండీ మార్చ్ వద్ద నుండి శాసన సభ్యులు ఆదిరెడ్డి వారు స్థానికనాయకులు, అధికారులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ నిత్యం వాహనాలతో రద్దీగా ఉండి, భారీ వర్షాల వలన గుంతలు ఏర్పడిన రహదారులను ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేయకపోతే వాహన చోదకులు ప్రాణాలను కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని, ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు, వారి సంక్షేమం దృష్ట్యా కూటమి ప్రభుత్వం రాజమహేంద్రవరం నియోజకవర్గ పరిధిలో ఎక్కడా కూడా రహదారులు గుంతలు లేకుండా ఉంచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. గత ప్రభుత్వం ఇటువంటి సమస్యపై దృష్టి సారించలేదని, దీనివలన వాహన చోదకులు ప్రణాలను కోల్పోయి వారి కుటుంబాలు వీధిన పడే దుస్థితి వచ్చిందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలువలోనే రోడ్ల పైన ఎక్కడ గుంతలు, ఎత్తు పల్లాలతో అధ్వానంగా ఉన్నాయో వాటిని గుర్తించి వాటి మరమ్మత్తుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి తమ ప్రభుత్వం లక్ష్యమని ఆ దిశగా ముందుకు వెళుతున్నామని శాసనసభ్యులు అన్నారు. ప్రభుత్వం ప్రతి అంశాన్ని కూలంకుషంగా పరిశీలించి ప్రజానీకానికి ఏ విధంగా మేలు చేయాలని సదుద్దేశంతోనే ఉన్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాశి నవీన్ కుమార్, ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రయాణీకులు సుఖంగా రోడ్లపై ప్రయాణం చేయాలని సంకల్పంతో మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఏపీ

### పార పట్టి గుంతలు పూడ్చిన టీటీడీ బోర్డు నెంబర్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి
జగ్గంపేట



ప్రయాణికుల భద్రత దృష్ట్యా మిషన్ పాట్ హెూల్ కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. తెలుగుదేశం, జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఏపీ(గుంతలు రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం) ని భాగంగా కాకినాడ నుండి నుండి జగ్గంపేట వచ్చే రహదారిలో కోనేటి వద్ద గుంతల పూడ్చే కార్యక్రమం ప్రారంభించి పారపట్టి గుంతలు పూడ్చిన ఎమ్మెల్యే నెహ్రూ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్ల బాగుకొరకు 826 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు.వచ్చే జనవరి నాటికి గుంతలు రహిత రోడ్లను తీర్చి దిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో సిమెంట్ రోడ్లు డ్రైన్లు వేసే కార్యక్రమం తీసుకోవడం జరిగిందని అన్నారు.గత జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యం,స్థానిక నాయకుల తీరుతో నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో ప్రయాణికులను దృష్టిలో పెట్టుకుని రహదారి ఇబ్బందులను తక్షణమే చక్కదిద్దేందుకు చర్యలు చేపట్టిందని జ్యోతుల నెహ్రూ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, జీను మణిబాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, జనసేన నాయకులు రామకుర్తి నరసింహమూర్తి, దేగల సత్తిబాబు, నాండ్ల చిరంజీవి, కొంద్రోతు శ్రీను, సాంబతుల చంద్రశేఖర్, కంటిపూడి రామారావు, మహిళా శక్తి కమిటీ సభ్యులు కుటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ బజార్ను అగ్రభాగంలో నిలపాలి

ప్రజాభూమి, కాకినాడ



ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులుగా సేవలందిస్తున్న ప్రెసింగి ఆదినారాయణ కాకినాడ సూపర్ బజార్ చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నికయినందున ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక బృందం శాలువాలతో సత్కరించి బుద్ధుడు విగ్రహంను బహుకరిచారు. సూపర్ బజార్ ద్వారా నాణ్యమైన నిత్యావసర వస్తువులు ప్రజలకు అందించి మరింత అభివృద్ధి చెందేవిధంగా కృషిచేయాలని తెలిపారు. కాకినాడ ప్రముఖులు సూచనలు సలహాలు మేరకు సూపర్ బజార్ను అభివృద్ధి చేస్తానని ప్రతీ ఒక్కరు సూపర్ బజార్లో నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసి సహకరించాలని ఈ సందర్బంగా కోరారు. ప్రెసింగిను సత్కరించిన వారిలో ప్రజాస్వామ్య పరిరక్షణ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, వివేకానంద ఎడ్యుకేషన్ సోసైటీ చైర్మన్ వమ్మి రఘురామ్, వేదిక రాష్ట్ర సాహిత్యవిభాగ కార్యదర్శి కె సన్యాసిరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పు దుర్గాప్రసాద్, కాకినాడ జిల్లా అధ్యక్షులు సతీష్ కాకినాడ సిటీ అధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలు నమ్మవద్దు జనసేన ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ వెల్లడి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని కొండేపల్లి రస్తా,సున్నపుబట్టీల ప్రాంతంలోని మునిసిపల్ స్థలంపై రెండు వర్గాల ప్రజల మధ్య ఉద్రిక్తత తలెత్తినలి విషయము పట్టణ ప్రజలకు తెలిసినదే. వాస్తవానికి ఈ ప్రాంత ప్రజలు పూర్వము నుండి తాతల,తండ్రుల,కాలము నుండి,ఎంతో.అన్యోన్యంగా,సుహృద్భావ వాతావరణంలో జీవనం సాగించే పరిస్థితి ఉంది. ఇటువంటి మంచి వాతావరణం ఉన్న ఈ ప్రాంత హిందూ ముస్లిం ప్రజల మధ్యలి అపోహల,అపార్థాల మధ్య విచిత్రమైన పరిస్థితి నెలకొన్నది. ఇక్కడ ఉన్న స్థల వివాదంలో ఇరు వర్గాల మధ్య అవగాహనకు వచ్చినప్పటికీ, కొంత మంది వ్యక్తులు వారి రాజకీయ లబ్ధి మరియు స్వప్రయోజనాల కోసం మత విద్వేషాలు, పెంచుతున్నారు, దయచేసి వారందరికీ ఈ యొక్క ప్రాంత ప్రజల తరఫున మరియు నాయకు లలిత౼రఫున, విజ్ఞప్తి చేస్తున్నాను. వివాదముసమసిపోయినప్పటికిని,పత్రికాప్రకటనలువివచ్చినప్పటికీ, ఇంకా అనవసరమైన అపోహలు కలిగిస్తూ, స్థానిక శాసనసభ్యుల పైన మరియు స్థానిక నాయకుల పైన, అపవాదులు సృష్టించి, ఒత్తిడికి గురి చేసే విధంగా ప్రజలను ఉసిగొల్పి ఇరువర్గాల ప్రజల యొక్క అన్యోన్యతను దెబ్బతీసే విధంగా, కొంత మంది వ్యక్తులు, దుష్ప్రచారం చేయు చున్నారు. ఆయా ప్రాంత ప్రజలు విజ్ఞతతో సంయమనం పాటించవలసిందిగా కోరుతున్నాను. దీని పైన మీకు ఎవరికైనా ఏమైనా అనుమానాలు ఉంటే, ఆ ప్రాంత ముస్లిం పెద్దలు డాక్టర్.మౌలాలి గారిని గాని, మమ్ములను గాని సంప్రదించ వలసిందిగా మనవి. ఈ విషయంలో రాజకీయ మిత్రులైన బంధుమిత్రులైన, అనవసరమైన, అపోహలు కలిగించి ఉద్రిక్తతలు కలిగించే విధంగా ప్రయత్నిస్తే ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించబోమని వారి మీద క్రిమినల్ చర్యలు తీసుకునే విధంగా పోలీసులకు ఫిర్యాదు చేస్తామని ఈ ప్రాంత నాయకుల తరఫున ప్రజల తరఫున తెలియచేస్తున్నాము.

## మున్సిపల్ స్థలము ప్రజల కోసమే తెలియజేసిన అధికారులు

### ప్రజలు ఎటువంటి ఆందోళన గురి కావొద్దు: డీఎస్పీ ,కమిషనర్

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం పట్టణ పరిధిలోని మార్కాపురం కొండేపల్లి రోడ్ లోని సర్వే నెం.343%ా% నందలి 224.79 చ.మీ విస్తీర్ణం గల స్థలము విషయమై గత కొన్ని రోజులుగా మార్కా పురం పట్టణంలో వివధ రకాల పుకార్లు వ్యాపించినందున, ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు మార్కాపురం డి.ఎస్.పి మార్కాపురం సీఐ, మార్కాపురం టౌన్ ఎస్సై మార్కాపురం మున్సిపల్ కమీషనర్తో కలసి సదరు స్థలంను సందర్శించి, అక్కడ ఉన్న హిందూ మరియు ముస్లిం మత పెద్దలతో మాట్లాడగా వారు ఆ స్థలములో ఏ విధమైన ప్రార్ధనా మందిరములు, ఇతర కట్టడములు చేయబోమని, ఆ స్థలముతో వారికి ఎలాంటి సంబంధము లేదని తీర్మానించి తెలిపినారు. కావున మార్కాపురం పట్టణం లోని ప్రజలకు తెలియచేయడం ఏమనగా, సదరు స్థలము విషయంలో ఎవరూ ఏ విధమైన ఆందోళనలు చెందవద్దని, ఆ స్థలమును ప్రభుత్వేతర కార్యక్రమాలకు కాకుండా, కేవలం మార్కాపురం మునిసిపాలిటి ఆధీనములో అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధముగా చూడగలమని, దీనికి సంబందించి ఎలాంటి పుకార్లను నమ్మవద్దని మార్కాపురం పోలీస్ వారు మరియు మున్సిపల్ అధికారులు ఇందు మూలంగా మార్కాపురం పట్టణ.ప్రజలకు.తెలియజేయడమైనది.

## తంటికొండపై కార్తీక మాస నిత్య అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జ్యోతుల లక్ష్మి దేవి

### ఏడు వారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం జ్యోతుల లక్ష్మీదేవి



ప్రజా భూమి జగ్గంపేట

కార్తీక మాసం మొదటి శనివారం పురస్కరించుకొని తంటి కొండపై భక్తులు పోటెత్తారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కోడలు, కాకినాడ జిల్లా అధ్యక్షులు నవీన్ భార్య లక్ష్మీదేవి స్వామివారిని దర్శించుకు న్నారు. దేవస్థానం మాజీ చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర ఆధ్వర్యంలో వేద పండితులు భక్తులకు, స్వాములకు స్వామివారి దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందజేశారు. వేకువజాము నుండి శ్రీ స్వామివారికి మేలుకొలుపు, విశేషాలంకరణ,అనంతరంపల్లకి సేవ,పంచ హారతుల కార్యక్రమాలు నిర్వహించినారు. నేనంటే శు క్రవారం సాయంత్రం నుండి ఆకాశదీపం ప్రారంభమైందని వేద పండితులు తెలిపారు. కార్తీక మాసం పురస్కరించుకొని నెల రోజులు కొండపై నిత్య అన్నదానం కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్తీక మాస మొదటి రోజున తంటికొండ వాస్తవ్యులు మండా సత్తిబాబు ధనలక్ష్మి పోసిరత్నం దంపతులచే చేపట్టిన అన్నదాన కార్యక్రమంలో జ్యోతుల లక్ష్మి దేవి పాల్గొని భక్తులకు,స్వాములకు స్వయంగా వడ్డించి అన్నదాన సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి మాట్లాడుతూ తన మామగారైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు తిరుమల తిరుపతి దేవస్థానంలో బోర్డు మెంబర్ గా నియమితులై నందుకుగాను స్వామివారిని దర్శించుకోవడం జరిగిందని, అదే విధంగా భక్తులు ఏమి కోరనా తంటికొండ వెంకన్న వరాలిచ్చే దేవుడని ఏడు శని వారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆధిక సంఖ్యలో భక్తులు, అయ్యప్ప స్వాములు, నాయకులు పాల్గొన్నారు.

## రహదారుల ప్రమాదాలను నివారించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. ..!

### -గుంతలులేనిరహదారులుఉండాలన్నదే ప్రభుత్వధ్యేయం: ఎంఎల్ఏ పులివర్తి నాని



ప్రజాభూమి, చంద్రగిరి

రాష్ట్ర ప్రభుత్వం రహదారి ప్రమాదాలను నివారించడంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గుంతలు లేని రహదారుల కార్యక్రమానికి " మిషన్ పాత్ హెూల్ ఫ్రీ ఏపీ " పేరిట రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల మరమ్మతులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారనీ, అందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని చంద్రగిరి నియోజకవర్గంలో ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం ఉదయం స్థానిక చంద్రగిరినియోజకవర్గంలోని దామల చెరువు దగ్గర నుండిగుంతలులేని రహదారులనుమరమ్మత్తులు చేసే కార్యక్రమాన్ని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్లన్నీ బాగు చేసుకునే కార్యక్రమానికి ముఖ్యమంత్రి అనకాపల్లిలో ప్రారంభించగా నేడు జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాన్ని మొదలుపెట్టడానికి చంద్రగిరి నియోజకవర్గ%శీ% నుంచి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రివర్యులు ఎన్నికల హామీలో భాగంగా రహదారుల ప్రమాదాలను నివారించేదిశగాగుంతలు లేని రహదారుల మరమ్మత్తులు చేయాలని, రోడ్ల నిర్వహణ పై సరైన శ్రద్ధ లేనీ కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లన్నీ దయనీయ స్థితిలో ఉన్నాయని, రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని దృఢనిశ్చయంతో నేడు గుంతల రహిత రహదారుల కార్యక్రమాన్ని ప్రారంభించారనితెలిపారు.జిల్లా వ్యాప్తంగా 66 రహదారుల మరమ్మత్తుల పనులను 12 కోట్ల 34 లక్షలతోపనులనుమొదలుపెట్టడం జరిగిందని, ఇంకా 55 రకాల మరమ్మత్తుల పనుల కోసం. 95 కోట్లతో పనులనుప్రారంభించేందుకుప్రతిపాదనలుప్రభుత్వానికి పంపామని తెలిపారు. కావున జిల్లాలోని అన్ని రహదారుల మరమ్మతుల పనులను యుద్ధ ప్రాతిపదికన నాణ్యతతో పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులకుసూచించారుచంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా 89 లక్షల 50 వేల రూపాయలతో 87 కిలోమీటర్ల మేర గుంతలు లేనిరహదారులనుఏర్పాటుచేయడమేలక్ష్యంగాపనులుచేపడుతున్నామని తెలిపారు.చంద్రగిరిఎం.ఎల్.ఏమాట్లాడుతూ .రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి రాష్ట్రవ్యాప్తంగా గుంతలు లేని రహదారుల ఏర్పాటు లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఎంతో సంతోషదాయకమని తెలిపారు. ఇందులో భాగంగా నేడు మన జిల్లా వ్యాప్తంగా రహదారుల మరమ్మతుల పనులకు శ్రీకారం చంద్రగిరి నియోజకవర్గంలో ప్రారంభించడం సంతోషమని అన్నారు. దామల చెరువు కొమ్మిరెడ్డిపల్లి ప్రాంత ప్రజల విజ్ఞప్తి మేరకు ఆ ప్రాంతంలో ఏనుగుల సంచారం ఉన్నందు వలన ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని, ఏనుగుల బారి నుండి ప్రజలను కాపాడేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఆ ప్రాంతంలో సెల్ ఫోన్ సిగ్నల్స్ సరిగా లేకపోవడంతో సెల్ టవర్స్ ఏర్పాటుచేసేలాచూడాలని కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్.ఈ మధుసూదన రావు, ఆర్ అండ్ బి డి ఈ శ్రీనివాసులు, జెడ్.పి. టి .సి నంగ పద్మజా రెడ్డి, ఎంపీడీవో శశి రేఖ, తశీల్ దార్ నిత్యానంద బాబు, పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకుంటున్న మంత్రి సుభాష్! మంత్రి సుభాష్ చొరవతో నలుగురికి రూ. 1.15 లక్షలు ఆర్థిక సహాయం

ప్రజాభూమి, రామచంద్రపురం

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తన మానవత్వాన్ని మరోసారి చాటుకున్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నలుగురికి రూ. 1.15 లక్షలు ఆర్థిక సహాయంచేశారు. తాను రూ. 25 వేలు వ్యక్తిగతంగా సహాయం చేసి, మిగిలింది దాతల సహాయాన్ని కూడా జోడించారు. ఒకపక్క అనారోగ్యం, మరో పక్క పేదరికం కారణంగా ఇబ్బందులు పడుతున్న నలుగురు వ్యక్తులకు మంత్రి సుభాష్ చేతుల మీదుగా సహాయం చేశారు. మండలం కేంద్రమైన గంగవరం గ్రామంలో కాదా పెద్దిరాజుకు రూ. 40 వేలు, ఖండవల్లి ఏసేపుకు రూ.25 వేలు, పెద్దిరెడ్డి నాగేశ్వరరావుకు రూ. 25 వేలు, పెంటపాటి భూషణంకు రూ.25 వేలు వెరసి మొత్తం లక్ష 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి ప్రజల మన్ననలు చురగొన్నారు. తన మాటకు విలువిచ్చి ఆర్థిక సహాయం చేసేందుకు ముందుకు వచ్చిన దాతలను మంత్రి సుభాష్ కిఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. మంత్రి సుభాష్ తన సొంత నిధులను నిత్యం సేవా కార్యక్రమాలకు హెచ్చిస్తూ మంచి మానవతా వాదిగా ప్రజల మన్ననలు అందుకుంటున్నారు. శభాష్ మంత్రి సుభాష్ అంటూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు .కష్టకాలంలో ఉన్న తమకు ఆర్థిక సహాయం అందించిన మంత్రి సుభాష్ కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.



## అవినీతిరహిత సమాజం - ప్రతి పౌరుడి భాద్యత - పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరిరాజు

ప్రజాభూమి గండేపల్లి.

సూరంపాలెం పవర్ గ్రిడ్ కార్పొరేషన్ లో విజిలెన్స్ అవగాహనా వారోత్సవాల ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా పెద్దాపురం డి.ఎస్.పి డి.శ్రీహరిరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు అవినీతిని అరికట్టడంలో భాగమవ్వాలనీ, ప్రజలందరికీ తమ వంతు సహకారంగా అవినీతికి వ్యతిరేకంగా అవగాహన పెంపొందించాలని సూచించారు.ఉద్యోగులంద రూ అవినీతికి తావు లేకుండా అంకిత భావంతో పనిచేయాలని అన్నారు. ప్రతిఏటా విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలు నిర్వహించి అవగాహన కల్పించడం సమాజానికి ఎంతో ఉపయోగకరమన్నారు. సైబర్ నేరాల గురించి ఉద్యోగులందరికీ వివరించారు. తమ పిల్లలకు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించాలని కోరారు. సమాజంలో జరిగే అవినీతిని ఏ విధంగా గుర్తించాలి, ఏ విధంగా అరికట్టాలి అనే విషయంపై ప్రసంగిస్తూ భారతదేశం ఈరోజు తీసుకుంటున్న వివిధ అవినీతి నిరోధక చర్యల గురించి తెలియజేశారు . ఈ సందర్భంగా డిజిఎం పవన్ కుమార్ మాట్లాడుతూ, విజిలెన్స్ అవగాహనా వారోత్సవాల సందర్భంగా పవర్ గ్రిడ్ నిర్వహించిన గ్రామ సభలను, వివిధ పాఠశాల, కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన




కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. తదుపరి పెద్దాపురం డి.ఎస్.పి. శ్రీహరిరాజు, జగ్గంపేట సీఐ శ్రీనివాస్ పవర్ గ్రిడ్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పవరగ్రిడ్ మేనేజర్లు కోటేశ్వరరావు, వీరేంద్ర, మూర్తి, సంస్థ ఉద్యోగులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పవన్ సభకు స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్

ప్రజాభూమి, గొల్లప్రోలు



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గంలో నిర్వహించనున్న దీపం లబ్ధిదారుల బహిరంగ సభకు శనివారం కాకినాడ జిల్లా కలెక్టర్ షాద్ మోహన్ షగిలి స్థల పరిశీలన చేశారు. గొల్లప్రోలు పట్టణ శివారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థలం సభకు అనుకూలంగా ఉంటుందా లేదా అన్న అంశాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి సభకు తేదీ ఖరారు కావాల్సి ఉందన్నారు.నియోజకవర్గ పరిధిలో సభకు అనువైన స్థలం కోసం అన్వేషిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మండల పరిధి చేబ్రోలు గ్రామానికి వెళ్లిన కలెక్టర్ సర్వే నెంబర్ 93,85/1లో గల 24.64 ఎకరాల విస్తీర్ణంలో గల కంకర గని ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రభుత్వానికి చెందిన ఈ ప్రాంతంలో నగర వనం ఏర్పాటు చేయడానికి స్థలాన్ని పరిశీలించారు. నగరి వనం ఏర్పాటులో భాగంగా వారం రోజుల క్రితం చేబ్రోలు గ్రామంలో జిల్లా ఫారెస్ట్ అధికారి, కాకినాడ ఆర్డిఓ ఈ స్థలాన్ని పరిశీలించగా,రెండు రోజుల క్రితం జాయింట్ కలెక్టర్ స్థల పరిశీలన చేశారు.జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ ఆర్డిఓ మల్లి బాబు, గొల్లప్రోలు తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో స్వప్న,నగర పంచాయతీ కమిషనర్ రవికుమార్,ఏఈ ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## గాజుల అలంకరణలో విజయదుర్గ అమ్మవారు

ప్రజాభూమి, గొల్లప్రోలు



గొల్లప్రోలు లోని కరణం గారి తోట వీధిలో వేంచేసియున్న శ్రీ విజయ దుర్గ అమ్మవారిని శనివారం గాజులతో అలంకరణ చేశారు. కార్తీక మాసం మొదటి రోజు కావడంతో అమ్మవారికి భక్తులు సారే, చీరలు సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పలు రకాల గాజులతో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి ఆ సౌకర్యం కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## భక్తి శ్రద్ధలతో కార్తీక మాస పూజలు

ప్రజాభూమి, గొల్లప్రోలు



కార్తీక మాసం ప్రారంభం కావడంతో భక్తులు భక్తిశ్రద్ధలతో కార్తీక మాస పూజలు ప్రారంభించారు. కార్తీక మాసం మొదటి రోజు కావడంతో గొల్లప్రోలు పట్టణ, మండల పరిధిలోని శివాలయాలు భక్తులతో కిట కిట లాడాయి. తెల్లవారుజామునే ఆలయాల వద్ద భక్తులు కార్తీకదీపాలు వెలిగించి, స్వామివారిని దర్శించుకున్నారు. మండల పరిధిలోని దుర్గాడ గ్రామంలో గల శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు దత్తు సోదరులు స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించి నీరాజనం మంత్రపుష్పములు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద అన్న సమారాధన.

ప్రజాభూమి గండేపల్లి.



గండేపల్లి మండలం మల్లేపల్లి లో వేంచేసియున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద కార్తీక మాసాన్ని పరిష్కరించుకుని పాడ్యమి కార్తీక మాసం మొదటి శనివారం రోజున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉభయగోదావరి జిల్లాల ప్రోగ్రాం కమిటీ కోఆర్డినేటర్ రామకుర్తి నరసింహం ఆర్థిక సహాయంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నాను. ఆలయపురోహితులు వైష్ణవు దాసు నాగేశ్వరరావు చేతుల మీదుగా రమేష్ కి సాలువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దొమ్మ శ్రీను, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు తెలగ రెడ్డి భద్రరావు, చింతపల్లి భద్రరావు, చింతపల్లి సుబ్బారావు, ఉండమంట్ల వెంకటేశులు,వెలిది చిన్నోడు, చింతపల్లి వీరబ్బాయి, పితాని వీరబాబు, ఉండమంట్ల త్రిమూర్తులు, నరవ శ్రీను, దార్లంక నూకరాజు, వల్లభశెట్టి కోటేశ్వరరావు, రామకుర్తి బుజ్జి, కూటమి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, ఇతర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించారు.

## యర్రవరంలో డాక్టర్ అమర నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో అమర జగన్నాథ రావు కుమారుడు డాక్టర్ నరసింహమూర్తి చొరవతో సంక్రాంతి ఫౌండేషన్ కిరణ్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో సుమారు 170 మంది వైద్య పరీక్షలు నిర్వహించుకోగా 40 మందిని మెరుగైన వైద్యం ఆపరేషన్ నిమిత్తం కాకినాడ కిరణ్ కంటి ఆసుపత్రికి రిఫర్ చేశారు. గ్రామ టిడిపి నాయకులు బస్వా ప్రసాద్, మైరాల కనకారావు తో పాటు పలువురు నేతలు కంటి పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా జగన్నాథరావు, వీఆర్వో గణేష్ లు మాట్లాడుతూ అన్ని అవయవాల్లో ప్రధానమైనవి నేత్రాలు అని వాటిని జాగ్రత్తగా కాపాడుకోవాలని తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అమర నరసింహ మూర్తి, బస్వాప్రసాద్, మైరాల కనకారావు,డాక్టర్ గీతా ప్రియ, సుమిత అనిత లలిత పి.ఆర్.ఓ గణేష్, వెంకట్, సూర్య, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సాధికారతే కూటమి లక్ష్యం తుని ఎమ్మెల్యే యనమల దివ్య

ప్రజా భూమి కోటనందూరు

మహిళా సాధికారితకు కట్టుబడి పనిచేస్తున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదురయినా. సంక్షేమ పథకాల అమలులో వెనుకడుగు వేయలేదని తుని ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు.మండల టీడీపీ అధ్యక్షుడు గాడి రాజబాబు అధ్యక్షతన కోటనందూరు మండల పర్యటనకు సీనియర్ నేత యనమల రాజేష్‌తో వచ్చిన యనమల దివ్యకు బిళ్లనందూరులో కూటమి నేతలు ఘన స్వాగతం పలికారు.దీపం టూ ఉచిత సిలెండర్ల పంపిణీకి విచ్చేసిన ఎమ్మెల్యే యనమల దివ్య కు మహిళలు మంగళహారతులతో బ్రహ్మరథం పెట్టారు.అనంతరం స్థానిక నాయకులు బైలపూడి శ్రీరామ్మూర్తి,మాతిరెడ్డి బాపిరాజు, లగుడు స్వామి



నాయుడు,మాతిరెడ్డి కృష్ణ,మాతిరెడ్డి నూకరాజు సూరిశెట్టి జగన్నాధం రావులతో కలిసి ఎమ్మెల్యే యనమల దివ్య మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల ను అందజేసారు. ఈకార్యక్రమంలో మండలానికి చెందిన కూటమి నేతలు దంతులూరి చిరంజీవి రాజు,గొర్లె అచ్చయ్య నాయుడు, పెంటకోట భాస్కర సత్యనారాయణ అంకంరెడ్డి రమేష్,వెలగా వెంకట కృష్ణారావు,బోడపాటి సత్యనారాయణ,పెనుమచ్చ నాగేశ్వరరావు,పోతల సూరిబాబు, షేక్ నవాబ్ జానీ, తదితరులు పాల్గొన్నారు



## దివ్యమైన దీపం మహిళల జీవితాల్లో వెలుగులు ఎమ్మెల్యే యనమల దివ్య

ప్రజా భూమి తుని

..చంద్రన్న పాలనలో దీపం పథకాన్ని అమలు చేసి ఆడ బిడ్డలను కట్టెల పొయ్యిల కన్నీటి కష్టాలకు వీడ్కోలు పలికిందీ తెలుగు దేశం ప్రభుత్వం.ఆర్థిక భారంతో పేద మహిళలు చితికి పోకూడదని భావించిన చంద్రబాబు ఎన్నికల సందర్భంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని సూపర్ సిక్స్‌లో చేర్చారు.పార్టీ అధికాం లోకి వచ్చింది.సూపర్ సిక్స్ పథకాల వద్దన ప్రారంభించిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం దీపం టూ కింద ఉచిత గ్యాస్ పథకాన్ని దీపావళి శుభ సందర్భంగా అమలులోకి తీసుకుని వచ్చింది.ఈనేపథ్యంలో ఎమ్మెల్యే యనమల దివ్య తుని నియోజకవర్గంలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని లాంచ్ చేసారు.టౌన్ టీడీపీ అధ్యక్షుడు



మాజీ చైర్మన్ ఇనుగంటి సత్యనారాయణ ఆధ్వర్యంలో తుని పట్టణంలో దీపం టూ ఉచిత పథకం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యనమల దివ్య యువనేత యనమల రాజేష్ తో కలిసి హాజరైయ్యారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి కూటమి నేతలతో కలిసి పూల మాలలతో ఎమ్మెల్యే యనమల దివ్య నివాళ్ళు అర్పించారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల ను మహిళలకు అందజేసిన యనమల దివ్య వారితో కొద్దిసేపు ముచ్చటించారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఈకార్యక్రమంలోకూటమి నేతలు సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, మాజీ చైర్ పర్సన్ కుసుమంచి శోభారాణి సత్యనారాయణ,మల్ల గణేష్ రామచంద్ర రాజు, దంతులూరి శ్రీనివాసరాజు, పరవాడ తాతబాబు, బాలాజీ, అల్లు రాజు,బోడపాటి శ్రీను, అప్పారావు, సిద్దాంతపు సత్తిబాబు,జల్లు వాసు, ఎస్కే వల్లీ, తదితరులు పాల్గొన్నారు

## గుంతల రహిత రహదారులే ప్రభుత్వ లక్ష్యం

### కుమ్మరి లోవలో మరమ్మతు పనులను ప్రారంభించిన తుని ఎమ్మెల్యే

ప్రజా భూమి తుని

ప్రయాణికుల భద్రత దృష్ట్యా మిషన్ పాట్ హెూల్ కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తెలుగుదేశం, జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఏపీ(గుంతలు రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమానికి శ్రీ కారం చుట్టింది.ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఈకార్యక్రమానికి ఎమ్మెల్యేలు శుభారంభం గావించారు.ఇదులోభాగంగా తుని ఎమ్మెల్యే యనమల దివ్య తుని మండలం కుమ్మరి లోవకు సమీపంలో గల పోలవరం కాల్వ వద్ద రోడ్డు మరమ్మతులను ప్రారంబించారు . ఈసందర్భంగా ఎమ్మెల్యే యనమల దివ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



నేతృత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం రాష్ట్రంలోని రహదారుల మరమ్మత్తులకు 826 కోట్ల రూపాయలను విడుదల చేసింది అన్నారు. వచ్చే జనవరి నాటికి గుంతలు రహిత రోడ్లను తీర్చిదిద్దమే ప్రభుత్వ లక్ష్యమన్నారు ఇందులో భాగంగా తుని నియోజకవర్గంలోన రోడ్ల మరమ్మత్తులను చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం కుమ్మరిలోవలో ఎమ్మెల్యే యనమల దివ్య పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్ఎల్ రాజు చింతంనీడి అబ్బాయి మోతుకూరి వెంకటేష్, స్థానిక నాయకులు జక్కాన రామునాయుడు, పోతల రాంబాబు గేదెల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు



## "గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమములో పవన్ మాట ఇచ్చాడు ఇచ్చిన మాట నెరవేర్చుతున్నాడు"





ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పిఠాపురం నియోజవర్గం గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమము పిఠాపురం పట్టణంలో డ్రైవర్స్ కాలనీ నందు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జనసేన పార్టీ పిఠాపురం ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీమాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ, ముఖ్య అతిథులుగా విచ్చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఠాపురం ఉప్పాడ రైల్వే గేటు నుండి కొత్తపల్లి వరకు రోడ్డుకి ఉన్న గుంతలను పూర్చడం జరుగుతుందని, అలాగే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో రహదార్ల గుంతలు పూడ్చు నిమిత్తం ప్రత్యేక దృష్టి సారించి రూ.826.00 కోట్లు బడ్జెట్ లో కేటాయించారు అని,ఇందులో మొదట విడతగా రూ 290.40 కోట్లు మంజూరు చేసియున్నారు.పిఠాపురం నియోజకవర్గమునకు మొదటి విడతగా రూ. 260.00 లక్షలు మంజూరు చేసియున్నారు.పిఠాపురం నియోజకవర్గము నందు స్టేట్ హైవేస్ 51.976 కి.మీ, జిల్లా రహదారులు కి.మీ 144.664 వెలసి మొత్తం 196.64 ఉన్నవి.మొదటి విడతలో 10 రహదార్లలో 63.13 కి.మీ పొడవులో గుంతలు పూడ్చు కార్యక్రమము రూ. 260.00 లక్షలతో చేపట్టడం జరుగుతుంది.క్రొత్త ప్రతిపాదనలు కి.మీ. 94.235 పొడవులో గుంతలు పూడ్చుటకు రూ. 470.00 లక్షలు ప్రతిపాదనలు పంపించడం జరిగినది.వీటికి కూడా త్వరలో మంజూరు చేయడం జరుగుతుంది.ప్రథమంగా సామర్లకోట ఉప్పాడ రోడ్డు నందు ఎఫ్.కె పాలెం నుండి కొండెవరం గ్రామము వరకు సుమారు 10 కి.మీ. ఉన్న గుంతలు పూడ్చుటకు రూ.37.00 లక్షలతో పనులు ప్రారంభించుచున్నాము.రహదారి గుంతలు పూడ్చు కార్యక్రమము జనవరి 15వ తేదీ కల్లా పూర్తి చేయగలము అని అన్నారు.మున్సిపల్ కమిషనర్ ఎన్. కనకారావు, ఎమ్మార్వో పి. గోపాలకృష్ణ, ఆర్.అండ్.బి డిపార్ట్మెంట్ తెలుగుదేశం నాయకులు, కొండేపూడి ప్రకాష్ మున్సిపల్ కౌన్సి లర్ అల్లవరం నగేష్ నల్ల శ్రీను రాయుడు శ్రీను కోళ్ల బంగారు బోనాల శివ బాబు నాయకులు న్ తిరుమల్ రావు అడ్డూరు శీను సురేష్ జనసేన సూరవరపు సురేష్ రంగా సతీష్ ప్రభాకర్ , బిజెపి నాయకులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం మండల్ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గ ఎంపిక

### ఏలేశ్వరం మండల పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులుగా ఆనంద్ పాల్ రెడ్డి.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం.




ఏలేశ్వరం మండల పాస్టర్ ఫెలోషిప్ నూతన కార్యవర్గ ఎన్నికలు శనివారం జరిగాయి. నూతన కార్యవర్గంలో ఏలేశ్వరం మండల పాసెస్ ఫెలోషిప్ నూతన అధ్యక్షులుగా ఆనంద్ పాల్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్ గా పాల్ ప్రసాద్ ఎన్నిక కాగా కార్యదర్శిగా ఎస్ ప్రభుదాస్ జాయింట్ సెక్రటరీగా ప్రసాద్ మాస్టారు. కోశాధికారిగా శామ్యూల్. జాయింట్ సెక్రటరీగా నెల్సన్ కార్యవర్గ సభ్యులుగా నోబెల్స్ సునీత పాల్ వి లాజర్ పి రాజు పి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నిక కాబడినట్లు ఎన్నికల అధికారి తెలిపారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన ఏలేశ్వరం పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు ఆనంద్ పాల్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో పాస్టర్స్ అందరం కూడా ఐక్యంగా ఉండి దేవుని వాక్య పరిచర్యలో విశ్వాసులను పెంచుకుంటూ పాస్టర్ లలో ఐక్యతను పెంచేందుకు కృషి చేస్తానన్నారు.

## పెద్దనాపల్లి బుద్ధ బ్రదర్స్ ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వం నమోదు



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో అట్టహాసంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం చేపట్టారు.స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో సర్పంచ్ బుద్ధ సూర్యప్రకాష్,ఎంపీటీసీ 1 సభ్యులు బుద్ధ సత్యవతి ఈశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. 100 రూపాయలతో సభ్యత్వం పొందడం ద్వారా 5 లక్షల రూపాయల ప్రమాద భీమా పొందవచ్చనని వారు టిడిపి అభిమానులకు,కార్యకర్తలకు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు భీశెట్టి ఈశ్వరావు,మళ్ళ పార్వతయ్య,దాడి గంగ, బుద్ధ నానాజీ,బూర అనుషతెలుగుదేశం పార్టీనాయకులు,అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణపతి పీఠంలో 'శివకేశవులకు' పంచామృతాభిషేకం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



స్థానిక సూర్యారావు పేట దూసర్లపూడి వారి వీధిలోని స్వయంభూ భోగి గణపతి పీఠంలో శనివారం ఉదయం సుప్రభాత వేళలో హరి హర సేవ నిర్వహించా రు. శ్రీవారి 57వ జప యజ్ఞ పారాయణ సందర్భంగా విఘ్నేశ్వర విష్వక్సేన మూర్తులకు అష్టోత్తర పూజ శివ కేశవులకు పంచామృత అభిషేకం జరిగింది. కార్తీక మాసంలో శివ కేశవుల ఆరాధన చేయడం ముక్తిప్రదాయ కమైన మోక్ష మార్గమని.. ప్రతివారం శ్రీవారి సేవకుల ఆధ్వర్యంలో సప్తగిరుల కలశాలతో శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి జపయజ్ఞ పారాయణ జరుగుతున్నదని.. శ్రీవారి పాదాల వద్ద బియ్యపుపిండి బెల్లం అరటిపండు గుజ్జుతో తయారుచేసిన 7ప్రమిదలలో 7వారాలు ఆవునెయ్యితో దీపారాధన చేయడంవలన నవగ్రహ దోషంతొలగి'కలియుగ దుష్కర్మల నుండి విముక్తి లభిస్తుందని పీఠంతెలియజేసింది 10సంవత్సరాల వయసు లోపున్న బాలురతో వచ్చే (నవంబర్9న) శనివారం నాడు గోవిందనామాల బాలదాసులతో శ్రీవారి 58 వ సహస్ర నామ పారాయణజరుగు తుందని ఆసక్తి కలిగినవారు పాల్గొనవచ్చని పీఠం తెలియజేసింది.

## సిఎం సహాయనిధి చెక్కును పంపిణీ చేసిన మంత్రి శుభాష్!

ప్రజాభూమి,రామచంద్రపురం.



రామచంద్రపురం పట్టణం కొత్తూరు ఒకటో వార్డుకు చెందిన పార్వతిని రామాం జనేయమ్మ కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్నారు. ఆమె మెరుగైన వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సాయం చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి , రామచంద్రపురం శాసనసభ్యులు వాసంశెట్టి శుభాష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి అర్జీ పెట్టుకున్నారు.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 1,62,000 మంజూరయ్యాయి. శనివారం రామచంద్రపురం పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని మంత్రి క్యాంప్ ఆఫీసులో మంత్రి సుభాష్ ఈ మంజూరైన చెక్కును లబ్ధిదారురాలుకు అంద జేశారు. చెక్కును అందుకున్న ఆమె సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని పంచాయతీల్లో టిబి టెస్టులు తప్పనిసరిగ్గా చేయాలి.

**- జనాభా ప్రాతిపదికన ప్రతి లక్షకు మూడు వేల టిబి టెస్టులు చేయించాలి**

**- తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి**




ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

జిల్లా లోని పంచాయతీల్లో టిబి ప్రిసమ్ప్టివ్ టెస్టులు తప్పని సరిగ్గా చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అన్నారు. శనివారం స్థానిక ఆనం కళా కేంద్రం లో టిబి ఫోరం/సొసైటీ, టీబి ముక్త్ గ్రామ పంచాయతీ అవార్డు ప్రధాన సమావేశంలో ముఖ్య అతిథిగా కలెక్టరు ప్రశాంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి . ప్రశాంతి మాట్లాడుతూ జిల్లా కు చెందిన 109 పంచాయతీలకు టిబి ముఖ్త్ కింద గాంధీ బ్రాన్జ్ మెడల్ మరియు సర్టిఫికెట్లు అందించడం ద్వారా వారిపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. టిబి లక్షణాలు ఉన్నవారినీ ముందుగా గుర్తించి సరైన చికిత్సలు అందించాలని తెలిపారు. పంచాయతీలలో టిబి ప్రిసమ్ప్టివ్ టెస్టులను జనాభా ప్రాతిపదికన చేపట్టాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొనడం జరిగిందనీ, అందులో భాగంగా ప్రతి లక్షకు మూడు వేల టెస్టులు తప్పక చేయించా లని తెలిపారు. టిబి విముక్త్ కార్యక్రమాన్ని సమగ్రమైన విధానంలో చేపట్టాలన్నారు. ఏదైనా ఒక పని చెయ్యడం లో నిబద్ధత కలిగిన ఉండాలనీ పిలుపు ఇచ్చారు. గ్రామ పంచాయతీల పరిపాలన పరమైన విధుల నిర్వహణలో సమాజ ఆరోగ్య సంరక్షణ అత్యంత ప్రాధాన్యత కూడుకున్నదని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. అందులో భాగంగానే నేడు పంచాయతి కార్యదర్శుల బాధ్యత, విధి నిర్వహణలో వారీ పాత్ర పై ఇటువంటి వేదిక ద్వారా అవగాహన కల్పించడం జరుగుతున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో గోల్డెన్ గాంధి అవార్డు కోసం తమ వంతుగా కార్యదర్శులు ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలి అని పేర్కొన్నారు. స్క్రీనింగ్, పరీక్షలు, నిర్ధారణ, చికిత్స ద్వారా 2025 నాటికి టిబి విముక్తి భారత్ దిశలో ప్రజల్లోకి సమర్ధవంతంగా తీసుకుని వెళ్లాలని సూచించారు. టిబి వలన మన దేశంలో ప్రతి మూడు నిమిషాలకి ఇద్దరు మరణిస్తున్నారని తెలిపారు. టిబి లక్షణాలు ఉన్న వారికి మెరుగైన పోషక విలువలు తో కూడిన ఆహారం అందించడం ద్వారా మాత్రమే సాధ్యం అన్నారు. అందుకోసం మరింత మంది నక్ష మిత్రాలని గుర్తించి వారీ పేర్లు నమోదు చెయ్యాల్సి ఉందన్నారు. వారీ ద్వారా అందచేసే ఆర్థిక సహాయంతో సంపూర్ణ పోషక విలువలు కలిగిన కిట్స్ అందచేసి సంపూర్న ఆరోగ్య వంతులుగా తీర్చి దిద్దేందుకు ముందుకు రావాలని కలెక్టరు కోరారు.టిబి వ్యాధి ఒకరి నుంచి మరొకరికి సోకే అవకాశం ఉందని, అయితే సరైన విధానంలో చికిత్సా పొందడం ద్వారా సమూలంగా తొలగించే అవకాశం ఉందనీ జిల్లా లెప్రసీ అధికారి డాక్టర్ ఎన్ వసుంధర పేర్కొన్నారు. చికిత్సా విధానం, సక్రమంగా మందులు వాడడం ద్వారా మాత్రమే సాధ్యం అవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ ఎన్. వసుంధర, డిపిఓ, ఎం. నాగ లత, డి ఈ ఎం ఓ, ఎం ఆర్ పి ఎస్ సత్యకుమార్, డ్రామా పిడి ఏ. నాగమహేశ్వరరావు, ఐఎం ఎ సెక్రటరీ డాక్టర్ గురు ప్రసాద్, ప్రముఖ పలమనాలజిస్టులు డాక్టర్ జి. రత్నాకర్, డాక్టర్ ఏ. మేరీ వసం త, %ఔనూ% కన్సల్టెం ట్ డాక్టర్. సాయి, టీబీ ఫోరమ్ జిల్లా సభ్యులు డాక్టర్ శర్మ, జిల్లా పంచాయతీరాజ్ ఆఫీసర్, జిల్లాలోని అన్ని పంచాయతీల పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## దళితులపై దాడులు అరికట్టాలి

## మండపేట ఘటన పై స్పందించినకాకినాడ జిల్లా అధ్యక్షులు రాచర్ల రమేష్.



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర లో ఎస్సీ ఎస్టీ రైట్ ప్రొడక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు రాచర్ల రమేష్ మాట్లాడుతూ ఓవైపు చట్టాలు కఠినంగా అమలు అవుతూ నేరస్తులకు చుక్కలు చూపిస్తున్న కొందరు తీరులో మాత్రం మార్పు రావడం లేదు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో నేరం చేసిన వారు తీవ్రమైన దుర్భర పరిస్థితి లు ఎదుర్కోవడం కళ్ళారా చూస్తున్న కొందరి ఆలోచనల్లో మాత్రం పరిపక్వత రావడం లేదు ఇక అసలు విషయానికొస్తే మూడు సామాజిక వర్గాలకు చెందిన ముగ్గురు దళిత యువకులను ఏడిద గ్రామానికి చెందిన కొందరు యువకులు దారుణంగా కొట్టడం వివాదాస్పదంగా మారింది, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండపేట పట్టణంలో రెల్లి సామాజిక వర్గం చెందిన బొచ్చ మోహన్ కిరణ్ తన కుటుంబ సభ్యులతో కలిసి సత్య శ్రీ థియేటర్లో మ్యాట్నీ షో సినిమాకి వెళ్ళాడు అయితే ఆ క్రమంలో కిరణ్ చెల్లెలు స్టాండ్ వేసి ఉన్న ఓ మోటార్ సైకిల్ కు జారబడి నిల్చోవడంతో అది వెనక్కి పడిపోయింది దీంతో సెల్ఫ్ మోటర్ కాస్త డ్యామేజ్ అయింది అనంతరం వారు మోటార్ సైకిల్ లేపి అక్కడనుండి థియేటర్లోకి వెళ్లిపోయారు, కొద్దిసేపటి అనంతరం మోటార్ సైకిల్ యజమాని అతను స్నేహితులు బండిని చూసుకుని ఎవరు పడగొట్టారు అంటూ హాలు లోపలకు వచ్చి కేకలు వేస్తూ బూతులు తిడుతూ గొడవ చేశారు, దీంతో కిరణ్ బయటికి వచ్చి మోటార్ సైకిల్ బాగు చేయించి ఇస్తానని సమాధానం చెబుతున్నా సమస్య మరింత తీవ్రంగా మారిందని సరిగ్గా అదే సమయంలో కిరణ్ స్నేహితులైన కొల్లి చంటి( మాదిగ ) పాలపర్తి చంద్రశేఖర్ ( మాల) లు అక్కడికి వచ్చారు, వారు గొడవను సర్ది చెప్పే ప్రయత్నం చేయగా వారిపై సైతం దాడికి తెగబడ్డారు, అనంతరం కిరణ్ భయంతో పారిపోగా మిగిలిన ఇద్దరినీ వారి వెంట పెట్టుకుని ఏడిద గ్రామానికి తీసుకెళ్లిపోయా అక్కడ వారిద్దరి చేతులు కట్టేసి కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు కులం పేరుతో తీవ్రమైన విమర్శలు చేస్తూ సుమారు 40 మంది వరకు దాడికి పాల్పడ్డారు, ఎంత దారుణమైన పరిస్థితిలో మనం ఉన్నాము , ఇన్ని చట్టాలు ఉన్న ఎస్సీ ఎస్టీల పై దాడులు జరగడం బాధించదగ్గ విషయమని బాధిత కుటుంబాలకు న్యాయం జరగాలని తక్షణమే దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని దళితులకు న్యాయం జరగని పక్షంలో అన్ని సంఘాలు ఒకే ఏకతాటిపై వచ్చి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ రైట్ ప్రొడక్షన్ కౌన్సిల్, తరపున మీడియాకు వివరించారు

## 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్ కి ఎంపీ పురందేశ్వరి ఆస్ట్రేలియా పయనం

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ( సిపిఎ) ఇండియా రీజియన్ స్టీరింగ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలు, మహిళా పార్లమెంటేరియన్ల, స్టీరింగ్ కమిటీకి చైర్‌పర్సన్ కూడా అయిన రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఆస్ట్రేలియా బయలుదేరి వెళ్లారు.

ఆస్ట్రేలియాలో జరిగే 67 వ కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్(సిపిసి)లో 50కి పైగా దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతుండగా, మన దేశం నుండి ఎంపీ పురందేశ్వరి పాల్గొంటున్నారు.

ప్రపంచంలో మహిళలు ఎదుర్కొనే వివిధ సమస్యలపై సిపిసిలో చర్చించడంతో పాటు మహిళల ప్రాతినిధ్యం పెంపు తదితర సమస్యలపై చర్చలు ఉంటాయి. బిజెపి రాష్ట్ర



అధ్యక్షురాలుగా, బిజెపి సభ్యత్వ నమోదుకు సంబంధించి కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల ఇంఛార్జిగా వ్యవహరిస్తున్న ఎంపీ పురందేశ్వరిని కామన్వెల్త్ మహిళా పార్లమెంటరీ స్టీరింగ్ కమిటీ చైర్ పర్సన్ గా, నియమిస్తూ లోక్ సభ స్పీకర్ ఓ బిర్లా ఉత్తర్వులు ఇచ్చిన సంగతి తెల్సిందే. ఈనెల 10వ తేదీ వరకు ఆస్ట్రేలియాలో జరిగే సమావేశాల్లో పాల్గొని, 11 వ తేదీన మనదేశానికి చేరుకుంటారు

## ఉచిత ఇసుక పాలసీ విధానంలో మరిన్ని సంస్కరణలు.

**బోర్ట్స్ మాన్ సొసైటీలో అనుమతి ఇచ్చిన రీచ్ లలో త్రవ్వకాలు ప్రారంభించండి**

**తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




వచ్చే మంగళవారం నాటికి బోట్స్ మ్యాన్ సొసైటి లకి అనుమతి ఇచ్చిన రీచేస్ లో త్రవ్వకాలు ప్రారంభించాల్సి ఉంటుందనీ, ఆమేరకు త్రవ్వకాలు ప్రారంభించని వాటికీ సంబంధించి అనుమతులు రద్దు చేయాల్సి ఉంటుందనీ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు.శనివారం డి ఎల్ ఎస్ కమిటి సమావేశానికి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ విధానం అమలులో మరిన్ని సంస్కరణలను తీసుకుని రావడం జరిగిందన్నారు. వినియోగదారులకి, ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలు , ఇతర నిర్మాణ, అభివృద్ది పనులను చెపట్టేందుకు అవసరమైన ఇసుక అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. డి సిల్టేషన్, ఓపెన్ రీచేస్ వద్ద సంబంధిత ఏజెన్సీస్ నిర్వహణలో రీచ్ ల నిర్వహణా ఉండాలన్నారు. వోల్టా చట్ట పరిధిలో ఇసుక త్రవ్వకాలు జరపాల్సి ఉంటుందని , ఇసుక రవాణా, ఇతర ఆర్థిక లావాదేవీలు పూర్తి స్థాయి లో సంబంధిత ఏజెన్సీస్ నిర్వహణలో చేపట్టవలసి ఉంటుందని పేర్కొన్నారు. రీచ్ ల నిర్వహణ కోసం రాజమహేంద్రవరం, కొవ్వూరు డివిజన్ పరిధిలో రేపు ఉదయం ఒక డివిజన్ లో మధ్యాహ్నం మరో డివిజన్ లో శిక్షణ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. జీవో నెంబర్ 66 , అక్టోబర్ 25వ తేదీ నుండి ఇసుక లభ్యతను పెంపొందించడానికి మరియు ఇతర నిర్మాణ రంగాన్ని పెంచడానికి మరియు ఉచిత ఇసుకను ఇబ్బంది లేని సరఫరా కోసం ప్రక్రియలను మెరుగుపరచడానికి సవరించిన ఉచిత ఇసుక విధానం 2024 మార్గదర్శకాలను జారీ చేసిందన్నారు. దీనికి సంబంధించి, జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది తెలిపారు. చట్టబద్ధమైన విధుల మినహాయింపులో భాగంగా ఇసుకపై సీనరేజ్ ఫీజు, త్రవ్వకాలు, రవాణా, లోడింగ్, పరిపాలన వ్యయం పై జి ఎస్ టి పూర్తిగా మినహాయించి నట్లు తెలిపారు. తద్వారా రాష్ట్ర నిర్మాణ రంగాన్ని ఉత్తేజ పరిచేందుకు, ఇన్‌పుట్ వ్యయాన్ని తగ్గించడానికి మరియు తద్వారా రాష్ట్ర జి ఎస్ డి పి మరియు ఉపాధిపై సానుకూల గుణకార ప్రభావానికి దారితీసేందుకు మినహాయించినట్లు తెలియ చేశారు. దీనికి సంబంధించి తూర్పుగోదావరి జిల్లా స్థాయి ఇసుక కమిటీ చేసిన తీర్మానాల ప్రకారం రీచ్ ల వద్ద నిర్ణయించిన ఇసుకకు ఈ క్రింది విధంగా ధరలు వర్తించనున్నట్లు సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. స్థానిక సంస్థల ప్రాంతాలలో ప్రవాహాలకు ఆనుకుని ఉన్న డి ఎల్ ఎస్ సి ద్వారా అవసరమైన అన్ని అనుమతులు కలిగి ఉన్న అధీకృత సరఫరా పాయింట్ల (రీచ్‌లు/డి-సిల్టేషన్ పాయింట్లు మొదలైనవి) నుండి ఇసుకను యాక్సెస్ చేయాల్సి ఉంటుందన్నారు. మైన్స్ విభాగం అభివృద్ధి చేసిన అప్లికేషన్ పోర్టల్‌లో అధీకృత సరఫరా పాయింట్ల వద్ద నమోదు చేసుకోవాలి మరియు ఉచిత ట్రాన్సిట్ ఫారమ్‌ను పొందాల్సి ఉంటుందన్నారు. ఆఫ్ లైన్, ఆన్‌లైన్ అప్లికేషన్ ద్వారా నమోదు చేసుకున్న తర్వాత, ఇన్‌ఛార్జ్ నుండి డెలివరీ తేదీ మరియు సమయ స్లాట్ తీసుకోవచ్చు. ట్రాన్స్‌పోర్టర్ నిర్ణీత స్లాట్‌లోని రీచ్‌ను చేరుకోవాలి మరియు ఇసుకను తన స్వంత మాన్యువల్ కార్మికులను ఉపయోగించి నేరుగా రీచ్ నుండి లోడ్ చేయవచ్చు లేదా నిర్దిష్ట సరఫరా పాయింట్ కోసం డి ఎల్ ఎస్ సి ఎంపిక చేసిన ఏజెన్సీ నుండి సహాయం తీసుకోవచ్చు, దీని కోసం నిర్దేశించిన ప్రకారం సొమ్ము నేరుగా ఏజెన్సీస్ కే చెల్లించాలి. ఆమేరకు డిలీస్సీ నిర్ణయించిన ధరల ప్రకారం వినియోగదారు రవాణాదారు నేరుగా ఎంచుకున్న ఏజెన్సీకి రసీదు/ఇన్‌వాయిస్‌ని పొందాల్సి ఉంటుందన్నారు. రీచ్ మేనేజ్‌మెంట్ ద్వారా అనుమతిం చబడిన అన్ని ఇసుక సరఫరా పాయింట్లు సంభందిత ఏజెన్సీ ల ద్వారా నిర్వహించాల్సి ఉంటుందన్నారు. వాటి నిర్వహణా వ్యవస్థ, మానవ వనరులను ఆయా ఏజెన్సీల ద్వారా మాత్రమే చేపట్టాల్సి ఉంటుందన్నారు. ట్రాక్టర్లు ద్వారా నేరుగా ఓపెన్ రిచ్ ల నుంచి ఇసుక తీసుకుని వెళ్ళల్సి ఉంటుందనీ, జిల్లా యంత్రాంగం పర్యవేక్షణలో న్యాయమైన మరియు పారదర్శక ప్రక్రియ పై విజిలెన్స్ చేపట్టాల్సి ఉంటుందన్నారు. అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని, ఈమేరకు నిర్లిప్తత విడనాడి నిబద్ధత కలిగి విధి నిర్వహణలో బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ట్రాక్టర్లు ద్వారా నేరుగా ఓపెన్ రిచ్ లనుంచి తీసుకొని వెళ్ళవచ్చు అని స్పష్టం చేశారు. మల్లేశ్వరం ఓపెన్ రిచ్ సంబందించి కోనసీమ జిల్లా పరిధిలో ఉన్న దృష్ట్యా ఉత్తర ప్రత్యుత్తరాలు ఆమేరకు జరపాలని నిర్ణయించారు. ఇతర జిల్లాలకు సరఫరా చేసేందుకు మైన్స్ ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చెయ్యడం పై నిర్ణయం తీసుకున్నారు. రీచేస్ నిర్వహణా కోసం 9 డి సిల్టేషన్, 16 ఓపెన్ రిచ్ లకు ఏజెన్సీస్ ఎంపిక పై చర్యలు పై మైన్స్ అధికారి కి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, ఏడి మైన్స్ డి ఫణి భూషణ్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్, జిల్లా భూగర్భ జలాల అధికారి వై శ్రీనివాస్, సహాయ పర్యావరణ అధికారి ఏ. రామచంద్ర మూర్తి, ఇరిగేషన్ ఈ ఈ – ఆర్ కాశీ విశ్వేశ్వరరావు, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ బీవీ గిరి , ఆర్ అండ్ బి ఈ ఈ ఎస్ బి వి రెడ్డి, మైన్స్ అధికారి విఘ్నేష్ లు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాల ముహూర్తం ఖరారు – ఈ సారి ప్రత్యేకత..!

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

2027లో జరిగే గోదావరి పుష్కరాలకు ముహూర్తం ఖరారైంది. దేశ విదేశాల నుంచి కోట్లాదిమంది గోదావరి పుష్కరాలకు తరలి వస్తారు దీంతో ప్రభుత్వం స్థానిక నేతలు – ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తం అయ్యారు. ముందస్తు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. చేపట్టాల్సిన పనులపైన నిర్ణయానికి వచ్చారు. ఈ సారి గోదావరి పుష్కరాల నిర్వహణలో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. తాజాగా పుష్కరాల నిర్వహణ కోసం పలు నిర్ణయాలు తీసుకున్నారు.

**ముహూర్తం ఖరారు** : 2027 జూలై 23 నుంచి ఆగస్టు 3 వరకు గోదావరి పుష్కరాల నిర్వహణకు నిర్ణయించారు. ప్రతీ 12 ఏళ్లకు ఒకసారి జరిగే పుష్కరాల కోసం ప్రభుత్వం ఏర్పాట్లు మొదలు పెట్టింది. 2015 లో ఇదే గోదావరి పుష్కరాల ప్రారంభం వేళ చోటు చేసుకున్న ఘటనలు విషాదం మిగుల్చాయి. ఈ సారి పుష్కరాల కోసం 8 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. దీంతో గోదావరి జిల్లాల్లో పుష్కర ఘాట్ల అభివృద్ధికి రూ.904 కోట్లతో ప్రతిపాదలు అధికార యంత్రాంగం సిద్ధం చేసింది. సుమారు రెండున్నరేళ్ల కంటే ఎక్కువ సమయం ఉన్నప్పటికీ ప్రజాప్రతినిధులు, అధికారులు ఇప్పటి నుంచే రంగంలోకి



దిగారు. పుష్కర ఏర్పాట్ల పైన కీలక కసరత్తు చేశారు.

**నిధుల కేటాయింపు**: అఖండ గోదావరి పుష్కరాలు–2027 ముసాయిదా యాక్షన్ ప్లాన్ కూడా సిద్ధమైంది. అందరూ ఒకే ఘాట్‌లో స్నానాలు చేసే అవసరం లేకుండా గోదావరి నదిలో ఎక్కడైనా స్నానాలు చేయవచ్చని ప్రచారం చేయనున్నారు. ప్రస్తుతం ఉన్న 17 ఘాట్లకు రోజుకు 75,11,616 మంది వస్తారని అంచనా వేశారు. మరో నాలుగు కొత్త ఘాట్లు అవసరమని భావిస్తున్నారు. యాత్రికుల బస ఏర్పాట్లపై చర్చించారు. రాజమహేంద్రవరం పరిధిలో గోదావరి ఘాట్ల అభివృద్ధికి రూ.904 కోట్లతో బడ్జెట్ ప్రతిపాదించారు. కార్పొరేషన్ రోడ్ల అభివృద్ధికి రూ.456.5 కోట్లు, ఆర్‌అండ్‌బీ రోడ్లు, బ్రిడ్జిల అభివృద్ధికి రూ.678.76



కోట్లతో ప్రతిపాదనలు చేశారు. సిటీ బ్యూటిఫికేషన్, ఐకానిక్ టూరిజం సైట్ ప్రాజెక్టు కోసం రూ.75 కోట్లతో ప్రతిపాదించారు.

**ముందస్తు ఏర్పాట్లు**: ఈదఫా గోదావరి పుష్కరాలకు జిల్లాను యూనిట్‌గా తీసుకుని శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలని నిర్ణయించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటి నుంచే రద్దీ, ట్రాఫిక్ నియంత్రణ, తదితర అంశాలను దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేస్తామని మంత్రులు చెబుతున్నారు. గోదావరి పుష్కరాలు 2047కు విజనరీతో ముందుకు వెళ్లనున్నారు. దీనికి సంబంధించిన నిధులను సమీకరించుకుని, సమగ్ర అభివృద్ధి యాక్షన్ ప్లాన్ రూపొందించనునున్నారు.

## ఫారం -ఎ లో అభ్యంతరాలు ఉంటే 3 వ తేది లోగా తెలపండి!

**కాజులూరు తాహశిల్దార్ శివకుమార్.**

ప్రజాభూమి, రామచంద్రపురం.

త్వరలో జరగనున్న నీటి వినియోగదారులసంఘ ఎన్నికల నేపథ్యంలో ఫారం ఎలాగో అభ్యంతరాలు ఎమైనా ఉంటే ఈనెల మూడవతేదోలోగా తెలియచేయాలని కాజులూరు మండల తాసిల్దార్ ఎల్ శివకుమార్ రైతులకు తెలియ జేశారు.ఈమేరకు శనివారం కాజులూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జె. రాంబాబు, తాహ సిల్దార్ శివకుమార్ అధ్యక్షతన బిఎల్ఓ లతో సమావేశం జరిగింది ఈసంధర్భంగా కాజులూరు మండల పరిధిలో శెలపాక, గొల్లపాలెం ,పెనుమళ్ళ, మంజేరు, కాజులూరు, దుగ్గదుర్రు, కోలంక,పల్లిపాలెం నీటి సంఘాల తాలూకు ఫారం-ఎ నందు సర్వ్ నంబర్లు ప్రాదేశిక నియోజక వర్గం వారీ అసిస్టెంట్



జగన్నాథగిరి ఇరిగేషన్ ఏఈ ఇచ్చిన జాబితాలను గత నెల 31న గ్రామ సచివాలయాల నందు గ్రామ రెవిన్యూ అది కారుల ద్వారా ప్రచురణ చేయడం జరిగిందని, వాటి ప్రచు రణ చేసిన జాబితాల నందు ఏవైనా అభ్యంతరములు ఉన్న ఎడల ఈ నెల మూడో తేదీ తేది లోపు అసిస్టెంట్ ఇంజనీరు ఇరిగేషన్ జగన్నధగిరి వారికి తెలియజేయాలన్నారు.అలాగే ఈనెల ఆరవ తేదిన నీటి సంఘాల తాలూకు టిసి వారీ ఓటర్ల జాబితాను గ్రామ సచివాలయాలనందు ప్రచురణ చేయబడతా యని తెలిపారు. అలాగే తూర్పు,పచ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరుగా నమోదు తుది గడువు 6వ తేదితో ముగుస్తుందని రాజకీయ నాయకులకు పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులకు అందరు బిఎల్ఓలకు ఎంపీడీవో కార్యాలయంలో తహశీల్దారు, ఎంపీడీవో ల అద్యక్షతన సమావేశము ఏర్పాటు చేసారు.కాగా 31. అక్టోబర్ 2021 తేదినాటికి డిగ్రి పూర్తిచేసిన పట్టభద్రులు అందరితో దరఖాస్తు చెయ్యించవలసినదిగా సమావేశము నందు తెలియజేసారు .

## ఇర్రిపాకలో ప్రత్యేక పూజలు

ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేయించేసి ఉన్న భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయాల వద్ద కార్తీక మాసం తొలిరోజు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, వారి శ్రీమతి జ్యోతుల మణి కుటుంబ సభ్యుల తో కలిసి కార్తీక మాస రుద్రార్చన రుద్రయాగం నిర్వహిస్తున్నారు.



ప్రజాభూమి


# ధనలక్ష్మి అలంకారంలో శ్రీ వాసవి మాతా

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లె లో 119 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో నిర్వహించిన దీపావళి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం దీపావళి అమావాస్య పురస్కరించుకుని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవికి ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో అభిషేకం, కుంకుమార్చన, మంత్రపుష్పం, మహా మంగళ హారతి తదితర విశేష పూజలు నిర్వహించామని వేంపల్లె ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర తెలిపారు. సాయంకాలం ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో లక్ష్మీ పార్వతి సరస్వతి ముగ్గురమ్మల రూపమైన శ్రీ వాసవి మాతకు రూ.5,50,000/- ల భారతీయ కరెన్సీ నోట్లతో ధనలక్ష్మి దేవిగా వాసవి మాతను అత్యంత వైభవంగా అలంకరించామని ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు పచ్చిపులుసు ప్రవీణ తెలిపారు. అనంతరం 5,50,000/- ల భారతీయ కరెన్సీ నోట్లతో అలాగే మహిళలచే కుబేర లక్ష్మీ అష్టోత్తర కుంకుమ పూజ కూడా నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ మతంలో అత్యంత ముఖ్యమైన పండుగల్లో దీపావళి ఒకటి అని తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా బాణసంచా కాల్చి దీపావళి వేడుకలను జరుపుకుంటారని అన్నారు.ఆలయంలో కుంకుమ పూజ అనంతరం అష్టలక్ష్మి స్తోత్రం, కనకధారా స్తోత్రం పారాయణ చేశారు. రెండు రూపాయల నాణెములతో వాసవి కన్యకా పరమేశ్వరి పాద పద్మములకు అభిషేకం చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల హరికృష్ణ, ఆర్యవైశ్య మహిళా మండలి ఉపాధ్యక్షురాలు గోనుగుంట్ల సంధ్యారాణి, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కళ్యాణ మండపం, ఆర్యవైశ్య మహిళా మండలి, తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఓం శాంతి భవన్లో దీపావళి





ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని ప్రజాపిత బ్రహ్మ కుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యా లయంలో శనివారం దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారి సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించామని ఓం శాంతి నిర్వాహకులు విజయా, త్రివేణి, సౌమ్య లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా బాణసంచా కాల్చి దీపావళి వేడుకలను జరుపుకుంటారని తెలిపారు. అలాగే శనివారం బహుళ పాడ్యమి సందర్భంగా భగనీ హస్త భోజనం, దీపావళి విశిష్టత శివ పరమాత్మని యొక్క వాక్యాల్లో వివరించారు.

# అనారోగ్యంతో ఆపదలో ఉన్న వారికి అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

అనారోగ్యంతో ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలు స్తుందని శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన నివాసం లో 29 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి 28 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు అత్యవసర పరిస్థితుల్లో కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రులలో అప్పుచేసివైద్యంచేయించుకున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంత గానో ఉపయోగపడుతుందన్నారు ఆపదలో ఉన్న వారికి చంద్రబాబు నాయుడు ప్రభు త్వం ఎల్లప్పు డూ అందుబాటులో ఉంటుందని ఆయన చెప్పారు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 28 మంది లబ్ధిదారులకు 29 లక్షల రూపాయల చెక్కులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గుంతల రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## - రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి

ప్రజాభూమి,మడకశిర

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మడకశిర పట్టణం వైబి హళ్లి రోడ్డు నందు గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని శనివారం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ..గత వైసిపి పాలనలో అభివృద్ధి పడకేసి రోడ్లన్నీ గుంతల మయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం లో జనవరి లోపల రాష్ట్ర వ్యాప్తంగా గుంతలు లేకుండా చేయాలని ఉద్దేశంతో గుంతలు పూడ్చి కార్యక్రమాన్ని మొదలుపెట్టడం జరిగిందన్నరు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉమాశంకర్, బలరాం, రమేష్, వెంకట లక్ష్మమ్మ, రొళ్ల కన్వీనర్ దాసి రెడ్డి క్లస్టర్ ఇంచార్జిలు. నాగరాజు, నరేష్ కన్నా, రఘురాం, మాజీ కౌన్సిలర్లు నాగరాజు, డాక్టర్ సెల్ కృష్ణమూర్తి, తెలుగు యువత తిమ్మరాజు, బాబు, గంగాధర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# నివాస గృహాలకు నోటీసులు ఇవ్వడం పై ప్రజలు ఆగ్రహం

**60 సంవత్సరాలుగా ఇక్కడే ఉంటున్నాం అంటున్న పేద ప్రజలు**

**పేదలకు అన్యాయం జరిగితే సహించే ప్రసక్తే లేదు**

**భూస్వాములకు ఒక న్యాయం పేదలకు ఒక న్యాయమా?**

**అంటున్న టిడిపి సీనియర్ నాయకులు మాజీ కల్లుగీత స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య**

ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట బస్టాండ్ చెరువు పరిసర ప్రాంతాల్లో కడప చెన్నై జాతీయ రహదారికి పక్కన సర్వే నెంబర్ 1531/2 లోగత 60 సంవత్సరాలుగా వందకు పైన కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి అలాంటి వారిపై రెవెన్యూ అధికారులు స్థానిక తాసిల్దార్ ఖాళీ చేయమని నోటీసులు ఇవ్వడం పై పేద ప్రజలు భగ్గుమన్నారు రెవిన్యూ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు పేదల జోలికొస్తే సహించే ప్రసక్తే లేదని వందలాది ఎకరాలు మండల వ్యాప్తంగా గత ప్రభుత్వాలలో భూస్వాములు, బడా బాబుల ఆక్రమణదారుల చేతుల్లో కబ్జాకు గురవుతున్న పట్టించుకోని అధికారులు పేదల ఇళ్లకు నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సబబు అని తెలుగుదేశం పార్టీ తరపున సహించే ప్రసక్తే లేదని పేదల పక్షాన నిలబడి





పోరాటం చేస్తామని టిడిపి సీనియర్ నాయకులు కల్లుగీత మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య అన్నారు. శనివారం నాడు స్థానిక బస్టాండ్ నుంచి బాధితులతో కలసి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా తరలి వెళ్లారు తాసిల్దార్ రమణమ్మకు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఒంటిమిట్ట చెరువు అలుగు వద్ద ప్రభుత్వ భూమి కబ్జాకు గురి అయిందని చెరువు అలుగు నీరు పోయే వంకపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్లాట్లు వేశారని ఆయన గుర్తు చేశారు అలాగే శ్రీరామ్నగర్ కాలనీలో ప్రముఖ వ్యక్తి 6 సెంట్లు స్థలం ఉంటే తొమ్మిది సెంట్లు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన అపార్ట్మెంట్లు కట్టాడని ఇవి రెవెన్యూ అధికారులకు కనబడలేదా అని ప్రశ్నించారు పేదలకు ఒక న్యాయం పెత్తందారులకు ఒక న్యాయమా అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు పేదల జోలికి వస్తే తెలుగుదేశం పార్టీ తరఫున ఎంతవరకైనా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు ఈ సమస్యపై అన్నమయ్య జిల్లా పార్లమెంటు అధ్యక్షులు చమ్మర్తి జగన్మోహన్ రాజు, మంత్రి దృష్టికి తీసుకు వెళ్లగా పేదలకు న్యాయం జరిగేందుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పేదల పక్షాన ఉంటామని చరవాణి ద్వారా హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి నాయ కులు డాక్టర్ శివకుమార్,లాయర్ రామదాసు,మోదగల నరసింహులు, మామిళ్ళ ఈశ్వరయ్య, మన్నేరు కిష్టయ్య, సిపిఐ మండల నాయకుడు కట్ట యానాది, ఉర్దూ స్కూల్ చైర్మన్ ఖాదర్బాషా, కట్ట శేఖర్,మాజీ కో ఆప్షన్ నెంబర్ షేక్ అజంతుల్లా, సయ్యద్ ఫహాద్, నఫీ ఉల్లా, రజాక్, మౌలాలి ,చానా,సయ్యద్ ఫయాజ్, కరిముల్లా,సయ్యద్ షామీర్, పీరుల, బాధిత మహిళలు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్రిస్టియన్ లైన్ లో నీటి సమస్య లేకుండా చేస్తాం

## - కాలనీ ప్రజలతో చైర్మన్

ప్రజాభూమి, పులివెందుల



క్రిస్టియన్ లైన్ లో గత 20 రోజులుగా నీటి సరఫరా సక్రమంగా లేదని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ కు కాలనీ వాసులు తెలియజేయడంతో శనివారం క్రిస్టియన్ లైన్‌కు ఆయన చేరుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్టియన్ లైన్‌లో నీటి సమస్య తలెత్త కుండా చేస్తామని,ఈ కూటమి ప్రభుత్వం నిర్వాకం వలనే మునిసిపాలిటీ ప్రజలకు నీటి సమస్య, వీధి దీపాల కొరత, డ్రైనేజీ నిర్వహ ణ, చెత్త నిర్వహణ వంటి ప్రాథమిక అవసరాలు కూడా తీర్చలేని దుస్థితి నెలకొందని ఆయన అన్నా రు. కనీస బిల్లులు కూడా సీ ఎఫ్ ఎం ఎస్ లో ముందుకు కదలకుండా టిడిపి ప్రభుత్వం కక్ష కట్టిందన్నారు. దీనిపై వైఎస్ అవినాష్ రెడ్డి , వైఎస్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యం లో త్వరలో ప్రజా ఉద్య మం చేయడానికి కూడా సన్నాహాలు చేస్తున్నాం అన్నారు. గత ప్రభుత్వం ఏ రోజు కూడా నీటి కష్టాలు ఎదురైనా సంఘటన లేవు అన్నారు. ప్రజ లంతా అన్ని విషయాలు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అతి త్వరలో సమస్య పరి ష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్నపల్లి కిషోర్, ఖాదర్ బాషా, హరి,తదితరు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# స్మార్టుగా మీటర్ రీడర్ల ఉపాధికి గండం..!!!

## -స్మార్ట్ మీటర్ల రాకతో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల్లో గుబులు




ప్రజాభూమి, హిందూపురంటౌన్

స్మార్ట్ మీటర్ల రాకతో మీటర్ రీడర్ల బతుకు ప్రశ్నార్థకంగా మారింది. ఉద్యోగం ఎప్పుడు ఉంటుందో... ఎప్పుడు ఊడుతుందోనని ఆందోళన చెందుతున్నారు. కొన్నేళ్లుగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా చాలీచాలని వేతనాలతో కొనసాగుతున్నారు. రెండు దశాబ్దాలుగా విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న వారు, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని నాటి నుంచి డిమాండ్ చేస్తున్నారు. మరో పక్క కేంద్ర ప్రభుత్వ సూచనలతో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ స్మార్టు మీటర్లు తీసుకొస్తున్న సందర్భంలో ఉపాధి కొల్పోయే ప్రమాదం ఏర్పడిందని రీడర్లు ఆందోళన చెందుతున్నారు. కొత్తగా ఏర్పడే సర్కిల్ రీడర్లకు అర్హతలను బట్టి షిఫ్ట్ ఆపరేటర్లు, అటెండర్లు, వాచ్ మెన్లు, డ్రైవర్లు, గ్యాంగ్ మెన్ లుగా ఉపాధి కల్పించి ఆదుకోవాలని కోరుతున్నారు. ఈ మేరకు ఏపీ మీటర్ రీడింగ్ యూనియన్ ఆధ్వర్యంలో ఇటీవల ఎస్‌ఈ కి వినతిని ఇచ్చి విన్నవించారు.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో 6 డివిజన్ లు ఉన్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దాదాపు 350 మంది వరకు మీటర్ రీడర్లు విధులు నిర్వహిస్తున్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలో హిందూపురం డివిజన్ పరిధిలో 68 మంది, కదిరి డివిజన్ పరిధిలో 50 మంది వరకు మీటర్ల రీడర్లు పనిచేస్తున్నారు. వీరు ప్రతి నెలా 1 నుంచి 10వ తేదీ వరకు విద్యుత్ మీటర్ రీడింగ్ తీస్తుంటారు. ఒక మీటర్ రీడింగ్ తీసినందుకు విద్యుత్ శాఖ సంబంధిత కాంట్రాక్టర్ కు రూ.6 నుంచి రూ.7 చెల్లిస్తుంది. మిషన్ చార్జీలు, ఫోన్ రీచార్జి, రోల్స్, మరమ్మతులు ఈఎస్ఐ, ఈపీఎఫ్ కటింగ్ పోనూ రీడర్ చేతికి వచ్చేది కేవలం రూ.3.50 మాత్రమే, సగటున ఒక్కొక్క మీటర్ రీడర్ మూడు వేల నుంచి 3,500 మీటర్లకు రీడింగ్ తీసే అవకాశముంది. దీంతో వీరికి నెలకు రూ.10 వేల వరకు ఆదాయం సమకూరుతుంది. గత రెండు దశాబ్దాలుగా దీనినే నమ్ముకుని పని చేస్తున్న వందలాది మందికి స్మార్టు మీటర్లు రావడంతో ఒక్కసారిగా అందరికి ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం మాత్రం స్మార్ట్ మీటర్లు తొలుత ప్రభుత్వ కార్యాలయాలకు మాత్రమే బిగిస్తామని చెప్పుకొచ్చారు. అయితే క్షేత్ర స్థాయిలో చూస్తే విద్యుత్ శాఖ స్మార్టు మీటర్లు బిగించడంలో నాలుగు విధానాలను పాటిస్తోంది. ఇందులో క్యాటగిరి వారీగా తొలుత ప్రభుత్వ కార్యాలయాలకు బిగించింది. వెంటనే క్యాటగిరి-2 కింద ఉన్న దుకణాలు, షాపులకు వేగవంతంగా బిగిస్తున్నది. ఈ మీటర్లు బిగిస్తే ఇంటికి వెళ్లి రీడింగ్ తీయాల్సిన అవసరం ఉండదు. కార్యాలయంలో ఉండి ఎవరు ఎంత విద్యుత్ వాడినార చూసి రీడింగ్ తీసే అవకాశం ఉంది. ఇలా తీసిన బిల్లులను సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎనర్జీ కార్యదర్శుల ద్వారా ప్రతి ఇంటికి బిల్లులను అందించే విధంగా విద్యుత్ శాఖ ముందుకు పోతున్నట్లు తెలుస్తోంది.

ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలి.

విద్యుత్ శాఖలో రెండు దశాబ్దాలుగా మీటర్ రీడర్లుగా విధులు నిర్వహిస్తున్న వారందరికి విద్యుత్ శాఖలో వారి అర్హతలను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉంది. మీటర్ రీడర్ లలో చాలా మంది ఐటిఐ, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసుకున్న వారు ఉన్నారు. చాలీచాలని వేతనాలను తీసుకుంటూ ఎన్నో సంవత్సరాలుగా పని చేస్తున్నారు. ఉద్యోగ భద్రత కల్పిస్తారనుకునే సమయంలో స్మార్టుగా ఉద్యోగాలు పోతున్నాయని అని తెలిసి వారందరూ ఆవేదన చెందుతున్నారు. ఉపాధి కోల్పోతున్న వారందరికీ వారి విద్యార్హతను బట్టి విద్యుత్ శాఖలో ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. లేని పక్షంలో అందరూ ఉద్యోగాలు కోల్పోయి, వేరే ఉద్యోగాలు లభించక వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉంది. ప్రభుత్వం వీరి పట్ల సానుకూల నిర్ణయం తీసుకుని ఆదుకోవాల్సిన అవసరం ఉంది.

ఉద్యోగ భద్రత కల్పించాలి- ఈఎన్ వెంకటేష్ సిఐటియు జిల్లా కార్యదర్శి

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి. రెండు దశాబ్దాలకుపైగా పనిచేసేవారు చాలా మంది ఉన్నారు. వీరంతా మీటర్ కొంత రేటు చొప్పున వేతనం పొందుతున్నారు. ఇంత కాలంగా పనిచేస్తున్నా నేటికి ఔట్ సోర్సింగ్ సిబ్బందిగానే పనిచేస్తున్నారు. సీనియార్టీ, అర్హతలను బట్టి విద్యుత్ శాఖలో ప్రభుత్వ ఉద్యోగులుగా అవకాశం ఇవ్వాలి. చిరుద్యోగులపట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి.

# భవన నిర్మాణం కొరకు స్టేట్ బ్యాంకు ఉద్యోగుల రూ.10,016 చేయూత



ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల పట్టణం లోని నూతన బస్టాండ్ ప్రాంతం లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్మించ తలపెట్టిన భవన నిర్మాణం కొరకు పులివెందుల స్టేట్ బ్యాంక్ (మెయిన్) ఉద్యోగుల 10,016 రూపాయలు మొత్తాన్ని స్టేట్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ శ్యామల్ రావ్, డిప్యూటీ మేనేజర్ కార్తీక్, లోకల్ సెక్రటరీ ఓబులేసు ల చేతులమీదుగా విరాళం మొత్తాన్ని శనివారం స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కు అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ భవన నిర్మాణానికి దాతలు సహకరిస్తే భవన నిర్మాణం తొందరలో పనులు మొదలుపెట్టి పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో బ్యాంక్ ఉద్యోగులు గంగాధర్ రావ్, నరసింహులు, సుధాకర్, విక్టర్, విజయలక్ష్మి, అనూష, శిరీష పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు వివేకానంద పాఠశాల విద్యార్థి ఎంపిక

ప్రజాభూమి పులివెందుల టౌన్



పట్టణంలోని స్వామి వివేకానంద పాఠశాలలో 8వ తరగతి చదువు తున్న జగన్ మోహన్ రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల కడపలో జరిగిన జిల్లా స్థాయిహాకీ పోటీల్లో ఈ విద్యార్థి ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారని పాఠ శాల కరస్పాండెంట్ సోమశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ విద్యార్థి ఈనెల 8వ తేదీ నుంచి వైజాగ్లో జరిగే రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో పాల్గొం టారని ఆయన పేర్కొన్నారు. తమ పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయి ఎంపిక కావడంతో సోమశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు వ్యక్తం చేశారు.

# మద్యం సేవించే ప్రాంతాల్లో ముళ్ల పొదలు తొలగింపు

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు




ప్రజా భూమి ముద్దనూరు

బహిరంగ ప్రదేశాల్లో మద్యం చేయిస్తే చర్యలు తప్పవని సీఐ దస్తగిరి పేర్కొన్నారు. ఎస్ పి ఆదేశానుసారం, చేపట్టిన ఈ తొలగింపు కార్యక్రమంలో భాగంగా ఓ ప్రకటనలో ఆయన తెలుపుతూ ఎక్కువగా మద్యం సేవించేవారు రహదారి ప్రాంతంలో కానీ మరే ప్రాంతంలో నైనా పొదలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మద్యం చేయుచున్నారు. ఇలా గుంపులుగా పొదలలో మాటను సేవించడం వల్ల మద్యం మత్తులో ఎక్కువగా క్రైమ్ జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. అందుకే ఎక్కువగా మద్యం సేవిస్తున్న ప్రాంతాల్లో ఉన్న పొదలను జెసిబి ద్వారా తొలగిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఆటో బోల్తా యువకుడికి గాయాలు

ప్రజా భూమి ముద్దనూరు

స్థానిక తాడిపత్రి కడప జాతీయ రహదారిలో శనివారం ఆటో బోల్తా పడి శ్రీనివాసులు అనే యువకుడికి కాలు విరిగి తీవ్ర గాయాల య్యాయి. స్థానికుల సమాచారం మేరకు చింతకుంట గ్రామంలో లారీలో వచ్చిన ఎరువులను దించి ముగ్గురు ముద్దనూరు వైపు వస్తుండగా ఆటో బోల్తా పడి శ్రీనివాసులు అనే అతనికి తీకాలు విరిగి తీవ్ర గాయాలు కావడంతో 108 ద్వారా ప్రధమ చికిత్స చేసుకుంటూ ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## పాఠశాలలో మొక్కలు నాటిన విద్యార్థులు



ప్రజా భూమి, లేపాక్షి

హిందూపురం మెయిన్ బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లో హెడ్ పోస్ట్మాస్టర్ గా పనిచేస్తున్న మార్కండేయులు జన్మదిన సందర్భంగా మండల పరిధిలోని సడ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళ, కంపాక్స్ పెట్టెలు, మిఠాయిలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు శోభ, ఉపాధ్యాయులు నాగవేణి, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి వాసికి నవీన్ నిశ్చల్ ఆర్థిక సహకారం.



ప్రజా భూమి, లేపాక్షి

మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన వెంకటరమణ కుమార్తె వివాహానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ చైర్మన్ నవీన్ నిశ్చల్ 50వేల రూపాయల ఆర్థిక సహకారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ నిశ్చల్ మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఉప్పరపల్లి వెంకటరమణ కృషి చేశారన్నారు. తాను ఎలాంటి పదవులు ఆశించలేదన్నారు. తన కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం అందించాలని కోరగా వెంటనే తాను స్పందించి 50 వేల రూపాయలను అతనికి అందజేయడం జరిగిందని నవీన్ నిశ్చల్ పేర్కొన్నారు. అంతేగాక నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను కూడా గతంలో పూర్తి చేశానన్నారు. అదేవిధంగా విద్యార్థులకు పలు సంవత్సరాలుగా విద్యాసామగ్రిని ప్రతి ఏటా అందిస్తున్నానన్నారు. పలు ధార్మిక కార్యక్రమాలకు ఆర్థిక సాయం అందజేశానని పేర్కొన్నారు.

## అన్నదానానికి కుక్కర్లు, స్టవ్ వితరణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

సద్గురు యోగి నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నదానానికి దాతలు శనివారం రెండు కుక్కర్లు, ఒక స్టవ్ వితరణగా అందజేశారం. పేదల ఆకలి తీర్చేందుకు సేవాసమితి చేస్తున్న సేవలను గుర్తించి స్థానిక వైష్ణవి ఈ.ఎన్.టి. ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వంట తయారు చేయడానికి రెండు కుక్కర్లు, స్టవ్ తో పాటు రూ.25 వేలు విలువచేసే వంట వస్తువులను అందజేశారు. అదేవిధంగా కోలార్ పూల మార్కెట్ కు చెందిన వ్యాపారి వరదప్ప నాలుగు బియ్యం బస్తాలను వితరణంగా అందజేసినట్లు సేవా సమితి అధ్యక్షులు రవిశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ, కైవారం తాతయ్య ఆశీస్సులతో పేదల ఆకలి తెచ్చేందుకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అతను సహకరిస్తే త్వరలోనే నిత్య అన్నదాన సత్రాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. దాతలకు ఎప్పుడు కైవారం తాతయ్య ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహేష్ కుమార్, నాగరాజు, గొల్లన్న, సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతకు ఘన సత్కారం



ప్రజా భూమి, లేపాక్షి

మండల పరిధిలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి తృతీయ సోపాన్, రాజ్య పురస్కారం టెస్టింగ్ క్యాంప్ జరిగింది. ఈ క్యాంపుకు దాదాపు 400 మంది హాజరయ్యారు. వారికి లేపాక్షి వీరభద్రాలయ కమిటీ ధర్మకర్తల మండల చైర్మన్ రమానందన్ ఐదు రోజులపాటు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం మూడు పూటల ఆహారాన్ని అందజేశారు. అందుకు కృతజ్ఞతగా చైర్మన్ రమానందన్ ను నిర్వాహకులు ఎంఈఓ నాగరాజు, పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, స్కౌట్ జిల్లా కార్యదర్శి నీరుగంటి గిరిధర్, ఉపాధ్యక్షులు నాగరాజు గుప్త, డి ఓ సి నాగరాజు, స్కౌట్ మాస్టర్లు ఫణి కుమార్, రాఘవేంద్ర, రామకృష్ణ, ఏ ఎస్ ఓసి నాగరాజు, పిడి రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి ఆర్థిక సహకారం

ప్రజాభూమి, లేపాక్షి

మండల కేంద్రమైన లేపాక్షిలో పాత్రికేయులు నిర్మించనున్న లేపాక్షి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి పాత లేపాక్షి కి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి శ్యాం ప్రసాద్ రెడ్డి 25 వేల రూపాయల ఆర్థిక సహకారాన్ని అంద జేశారు. శనివారం జర్నలిస్టులు ప్రెస్ క్లబ్ నిర్మాణ విషయంగా శ్యాం ప్రసాద్ రెడ్డి ని సంప్రదించారు. వెంటనే స్పందించిన శ్యాం ప్రసాద్ రెడ్డి తన వంతు సాయంగా ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి 25 వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజం లో నాలుగవ స్తంభంగా నిలిపిన పాత్రికేయు లకు తన వంతు ఆర్థిక సహకారం అందజేయడమేకాక అవసరమైతే మరికొంత సాయం చేసేందుకు సిద్ధంగాఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికే యులు గోవర్ధన్ బాబు, సుబ్బరాయుడు, సందీప్ కుమార్ పాల్గొన్నారు.



# తెదేపా ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి -చాపట్లలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

## -రహదారి నిర్మాణానికి భూమి పూజ

ప్రజాభూమి, రాప్తాడు:

తెదేపా ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి బాటలో నడుస్తాయని తెదేపా మండల ఇన్చార్జ్ ధర్మవరపు మురళి అన్నారు శనివారం మండల పరిధిలోని చాపట్ల గ్రామంలో తెదేపా నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పరిటాల సునీత సోదరుడు ధర్మవరం మురళి అధ్యక్షతన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు ఈ సందర్భంగా ముందుగా పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటుచేసిన శుద్ధ జల కేంద్రాన్ని ప్రారంభించారు అనంతరం మరోరు జాతీయ రహదారి నుండి చాపట్ల గ్రామం వరకు కోటి 50 లక్షలతో నిర్మించే రహదారి పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత గ్రామాలకు పూర్వ వైభవం వచ్చి అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నా మని తెలిపారు పరిటాల సునీత నియోజకవర్గ అభివృద్ధికై కృషి చేస్తున్నదని అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సెక్స్ పథకాలలో భాగంగా అర్హులందరికీ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు అన్ని గ్రామాల్లో సిసి రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని గ్రామాల్లో ఎక్కడ ఇలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపుకొండ , ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు , గోపాల్, చీర్ల వెంకటేష్, సూరి , కేశవ , సాకే నారాయణస్వామి తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## టిడిపి సభ్యత్వంతో ఎన్నో ప్రయోజనాలు

### -స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న ప్రజలు



ప్రజాభూమి, హిందూపురంటౌన్

తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఒనగూరుతాయని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు శనివారం మున్సిపల్ పరిధిలోని 32 వార్డు అహ్మద్ నగర్ లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ సభ్యత్వం రూ.100 చెల్లించి తీసుకుంటే రూ.5 లక్షల ప్రమాద బీమా, పిల్లల చదువులకు ఆర్థిక సాయం, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు వంటి ప్రయోజనాలు ఉంటాయన్నారు. సభ్యత్వ నమోదులో పార్టీ అమలు చేస్తున్న విధానాలతో అనేకమంది ఆకర్షితులై స్వచ్ఛందంగా సభ్యత్వాన్ని నమోదు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా టీడీపీ సభ్యత్వం నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, పిఏ, బాలాజీ, మాజీ కౌన్సిలర్ వెంకటేష్ , వార్డు కౌన్సిలర్ బాబు, ఎన్.బి.కె రాజు, సాదిక్, ఐటీడీపీ అసెంబ్లీ అధ్యక్షులు నజీర్ అహ్మద్, పట్టణ ఐటీడీపీ అధ్యక్షులు శ్రీనివాస నాయుడు, ఐటీడీపీ వార్డు ఇంచార్జి రామకృష్ణ, షబ్బీర్ అలీ, అబు, ఐటీడీపీ సభ్యులు సాదిక్, తిరుమలేష్, మంజు, లోకేష్, శ్రీనివాస్, నవీన్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ రైఫిల్ షూటింగ్ లో "అనంత" విద్యార్థుల ప్రతిభ

### - ఓవరాల్ ఛాంపియన్షిప్ కైవసం



ప్రజాభూమి, అనంతపురము

రాజమండ్రిలో నిర్వహించిన 68వ స్కూల్ గేమ్స్ రైఫిల్ షూటింగ్ కాంపిటీషన్స్ లో అనంతపురం విద్యార్థులు ప్రతిభ చూపి ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించారు. ఈ పోటీల్లో భాగంగా నిర్వహించిన అండర్-14 పిస్టల్ గర్ల్స్ విభాగంలో ధాత్రి శివాని, ఓపెన్ సైట్ రైఫిల్-బాయ్స్ విభాగంలో దీక్షన్ సాయి 3వ స్థానాలో నిలిచి కాంస్య పతకం (బ్రాంజ్ మెడల్) సాధించగా, అండర్- 17 గర్ల్స్ విభాగంలో గురుప్రవల్లిక, అండర్-19 గర్ల్స్ విభాగంలో మల్లికభాయ్, అండర్-19 బాయ్స్ లో అఖిల్ పతకాలు సాధించారు. ఈ విజయాలతో డిసెంబర్ 24 భోపాల్ లో జరగబోయే నేషనల్ కంపిటేషన్ కు ఎంపికయ్యారని కోచ్ శ్రీకాంత్ తెలిపారు. ఈ క్రీడాకారులను శనివారం అనంతపురం డీఈవో ప్రసాద్ బాబు, స్కూల్ గేమ్స్ సెక్రెటరీ సుగుణమ్మ, వేణుగోపాల్, కోచ్ శ్రీకాంత్ అభినందించారు.

## పట్టణ సుందరీకరణకు ప్రత్యేక చర్యలు

### -మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు



ప్రజాభూమి, హిందూపురంటౌన్

పట్టణ సుందరీకరణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం కమిషనర్ పట్టణంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పర్యేక్షించి, కార్మికులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించామని, దీని కోసం రాత్రిపూట కొంత మంది పారిశుద్ధ్య కార్మికులను నియమించి పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. పట్టణ జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్య తక్కువగా ఉన్నారని, అయినప్పటికి పని విభజన చేసి ప్రధాన రహదారులను రాత్రి సమయంలో శుభ్రం చేయిస్తున్నామన్నారు. చెత్త లేని పట్టణంగా తీరి తీర్చిదిద్దాలని కొన్ని వార్డులను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. దీని కోసం వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో పాటు మెప్మా మహిళలను సైతం భాగస్వామ్యులను చేశామన్నారు. ఇది మంచి ఫలితాలను ఇస్తే, అన్ని వార్డుల్లోనూ ఇదే తరహా చేపట్టి చెత్త అన్నది పట్టణంలో ఎక్కడా కనిపించకుండా చేస్తామన్నారు. దీనికి పట్టణ ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలన్నారు. ఇంట్లో ఉత్పత్తి అయ్యే చెత్తను రోడ్డుపై, మురుగు కాలువల్లో వేయకుండా తడి, పొడి, ప్ర మాదకర చెత్తను వేరు చేసి ఇంటి వద్దకు వచ్చే పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని కోరారు. పారిశుద్ధ్యం పనులను నిరంతరం పర్యవేక్షణ చేస్తూ పట్టణాన్ని సర్వ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు.

# బాధిత కార్మికులకు నాణ్యమైన, ఉత్తమ చికిత్స అందిస్తున్నాం

**- ఎలాంటి ఆందోళన వద్దు..**
**- సప్తగిరి క్యాంపర్ పరిశ్రమలో తప్పులు జరిగిఉంటే కఠిన చర్యలు తీసుకుంటాం**
**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.**
**- సప్తగిరి క్యాంపర్ పరిశ్రమలో ప్రమాదం జరిగి అస్వస్థత గుర్రైన బాధిత కార్మికులకు కిమ్స్ సవేరా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో జిల్లా కలెక్టర్ పరామర్శ..**
**- బాధితులకు ఉత్తమ చికిత్స అందిస్తామని కుటుంబ సభ్యులకు జిల్లా కలెక్టర్ భరోసా..**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

శింగనమల మండల పరిధిలోని లోలూరు గ్రామం వద్దనున్న సప్తగిరి క్యాంపర్ పరిశ్రమలో ప్రమాదం జరిగి అస్వస్థత గురైన కార్మికులు అనంతపురం నగరంలోని కిమ్స్ సవేరా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా, శనివారం చికిత్స పొందుతున్న బాధిత కార్మికులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. పరామర్శించారు.

కిమ్స్ సవేరాలో చికిత్స పొందుతున్న అనంతపురం సాయి నగర్ కు చెందిన నాగేంద్ర ప్రసాద్, కృష్ణ, లక్ష్మీనారాయణ, సారయ్య, హరినాథ్ బాబులను జిల్లా కలెక్టర్ పరామర్శించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కార్మికులు ఎలాంటి భయపడాల్సిన అవసరం లేదని, చికిత్స గురించి ఎలాంటి ఆందోళన వద్దని, యాజమాన్యం, ప్రభుత్వం నుంచి చికిత్సకు అయ్యే ఖర్చు భరించి ఉత్తమ చికిత్స అందిస్తామన్నారు. మొత్తం చికిత్స పూర్తయ్యే వరకు ఆస్పత్రిలోనే ఉండాలని, ఖర్చు గురించి ఎలాంటి ఆలోచన వద్దని వారికి ధైర్యం అందించారు. అనంతరం బాధిత కార్మికుల కుటుంబ సభ్యులతో మాట్లాడి కార్మికులకు



నాణ్యమైన చికిత్స అందిస్తామని జిల్లా కలెక్టర్ భరోసా కల్పించారు. బాధితులకు ఏ అవయవం నష్టపోకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఏమి కంగారుపడవద్దు.. ముందు మంచి చికిత్స అందించాక డాక్టర్లు తర్వాత ఏం చేయాలి అని సలహాలు అందిస్తారన్నారు. ఉదయం 10, సాయంత్రం 4:30 గంటలకు కుటుంబ సభ్యులకు వివరాలు అందించాలని, బాధితులకు మంచి చికిత్స అందించాలని డాక్టర్లకు సూచించారు. ఎలాంటి సమస్యలున్నా శింగనమల తహసీల్దార్ ఫోన్ నెంబర్ 9493188823 కు ఫోన్ చేయవచ్చని, ఏమీ సమస్యలున్నా పరిష్కరించాలని తహసిల్దార్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ సందర్భంగా పాత్రికేయులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంఘటన పూర్వాపరాలను వివరించారు. శుక్రవారం వజ్రకరూరు మండలంలో పెన్షన్ల పంపిణీ, ఉపాధి హామీ పనుల తనిఖీ, దీపం-2 పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో తాను పాల్గొనడం జరిగిందని, సంఘటన సమాచారం తెలిసిన వెంటనే టెలిఫోన్ ద్వారా యాజమాన్యం, తహసిల్దార్, డీఎంహెచ్ఓ, ఆర్డిఓ, సవేరా సూపరింటెండెంట్ తో మాట్లాడి బాధిత కార్మికులకు ఉత్తమ చికిత్స అందించాలని తాను, జిల్లా ఎస్పీ నిరంతరం సమన్వయం చేయడం జరిగిందన్నారు. స్థానిక డిఎస్పి, సీఐ, అధికారులందరూ మొదట బాధితులకు చికిత్స అందించడంపై ప్రాధాన్యత ఇచ్చి ఆస్పత్రి వద్ద ఉన్నారని, రాత్రంతా తహసిల్దార్, డీఎం హెచ్ఓ ఇక్కడే ఉండి ఫోటోలు తమకు పంపుతున్నారన్నారు. బాధితులంతా వారంతా ఎలాంటి ప్రమాదం లేకుండా బయటపడ్డారన్నారు. ఈ సంఘటనపై అధికారులు వెళ్లి సరైన నివేదిక అందిస్తారని, అందులో తప్పులు కనబడితే ఖచ్చితంగా అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. యాజమాన్యం వారితో మాట్లాడితే వర్క్ మెన్ వెల్ఫేర్ పాలసీ కూడా తమకి ఉందని, మొత్తం చికిత్స ఉచితంగా ఇస్తూ ఎటువంటి ఖర్చు బాధితులపై రాకుండా చూసుకోవడం జరుగుతుందని, బాధితులు కోలుకున్న తర్వాత కూడా కావాల్సిన మందులు కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. కుటుంబ సభ్యులతో తాము అందుబాటులో ఉంటామని, వారందరికీ సింగనమల మండల తహసీల్దార్ ఫోన్ నెంబర్ కూడా ఇవ్వడం జరిగిందని, తర్వాత కూడా ఏం సమస్య ఉన్నా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఖచ్చితంగా స్పందిస్తూ వారిని ఆదుకుంటామన్నారు.

ఆయా శాఖల అధికారులు పరిశ్రమకు వెళ్లి పరిశీలన చేస్తారని, ఎప్పుడూ కూడా సంఘటన జరిగిన 48 గంటలలోపు నివేదిక తమకు వస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో వసంతబాబు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. సుజాత, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్లు బ్రహ్మయ్య, హరికుమార్, పరిశ్రమల శాఖ జిఎం శ్రీధర్, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ కేశవులు, కిమ్స్ సవేరా సూపరింటెండెంట్ హాబీబ్ రాజా, క్రిటికల్ కేర్ డాక్టర్లు రవిశంకర్, చంద్రశేఖర్, సీఈవో పీఎస్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677